నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 339 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 26 బుధవారం,ఫిబ్రవరి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


## క్వీన్స్ ల్యాండ్ ప్రతినిధితో బృంద సమావేశం సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ /నగరనిజం : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ఆస్ట్రేలియాలోని క్వీన్స్ ల్యాండ్ స్టేట్‌కి చెందిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో భేటీ అయ్యారు. హెచ్ఐసీసీ లో జరిగిన ఈ సమావేశంలో తెలంగాణలోని పెట్టుబడులకు అనుకూల వాతావరణం, పరిశ్రమలకు అందించిన ప్రోత్సాహకాలు, వ్యాపార విస్తరణ అవకాశాలను ప్రస్తావించారు. ఈ చర్చల్లో తెలంగాణలో పరిశ్రమలు, స్పోర్ట్స్ యూనివర్సిటీ, ట్రేడింగ్, ఇతర రంగాల్లో పెట్టుబడులు పెట్టే అవకాశాలు, పరస్పర సహకారం, అవగాహనా ఒప్పందాలపై సమగ్రంగా చర్చించారు. క్వీన్స్ ల్యాండ్ ప్రతినిధులు రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్వీన్స్ ల్యాండ్ గవర్నర్ డాక్టర్ జెన్నెట్ యంగ్, ఆర్థిక, వాణిజ్య, ఉపాధి, శిక్షణ శాఖ మంత్రి రోస్లిన్ బేట్స్ సహా పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### ‘బయో ఆసియా 2025’ ప్రారంభించిన సీఎం

హైదరాబాద్ హెచ్ఐసీసీ లో ‘బయో ఆసియా -2025’ 22వ ఎడిషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం నాడు ప్రారంభించారు. ఈ ప్రతిష్టాత్మక సదస్సులో ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులు, దేశీయ సంస్థల నిపుణులు, పరిశ్రమ నిష్ణాతులు పాల్గొన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కూడా ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. ఈ సదస్సులో జీవశాస్త్ర పరిశ్రమ అభివృద్ధి, ఆవిష్కరణలు, పెట్టుబడులు, వ్యాపార అవకాశాలు వంటి అంశాలపై చర్చించనున్నారు. తెలంగాణను

## ప్రాణాలు కాపాడటమే మా ప్రథమ కర్తవ్యం మంత్రి ఉత్తమ్



హైదరాబాద్/నగరనిజం : నాగర్ కర్నూల్ జిల్లాలోని దోమలపెంట వద్ద ఎస్.ఎల్.బీ.సీ సొరంగ ప్రమాద స్థలాన్ని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణరావు,కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంగళవారం పరిశీలించారు. సహాయచర్యల పర్యవేక్షణ అనంతరం జేపీ కార్యాలయంలో కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, “సొరంగంలో చిక్కుకున్న కార్మికుల ప్రాణాలను రక్షించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోంది. సర్వశక్తులైన ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. అవసరమైన సహాయక చర్యలు మరింత వేగవంతం చేయడానికి నిపుణులను తీసుకువస్తున్నాం,” అని తెలిపారు. రేపటికి ఎన్‌జీఆర్ఐ (నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్), బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ నిపుణులు రానున్నారని ఆయన పేర్కొన్నారు. “దేశంలోనే అత్యంత క్లిష్టమైన సొరంగాల్లో ఎస్.ఎల్.బీ.సీ ఒకటి. అందుకే భారత ఆర్మీ, నేవీ, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ), ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, ఎల్ అండ్ టీ, నవయుగ సంస్థల నిపుణుల సహకారంతో ఈ ఆపరేషన్ కొనసాగుతోంది,” అని వివరించారు. ఈ పదిహేను నిపుణుల బృందం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అర్విండ్ కుమార్ నేతృత్వంలో పనిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతీ గంటకోసారి పరిస్థితిని సమీక్షిస్తూ, సహాయ చర్యలను పర్యవేక్షిస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ”ప్రాణాలు కాపాడటమే మా ప్రథమ కర్తవ్యం” అని ఆయన గట్టిగా ప్రకటించారు.

## విప్లవాత్మక మార్పులు తెచ్చిన జీఈఎంలో స్వాయత్ కార్యక్రమానికి “ఆరేళ్లు”



న్యూఢిల్లీ/నగరనిజం: ఇ-లావాదేవీల ద్వారా అంకుర సంస్థలు, మహిళలు, యువత పురోగతి (స్వాయత్) కార్యక్రమానికి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ ఇ-మార్కెట్ ప్లేస్ (జీఈఎం) న్యూఢిల్లీలోని ప్రధాన కార్యాలయంలో ఈ నెల 19న ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రభుత్వ సేకరణలో మహిళల నేతృత్వంలోని సంస్థలు, యువత భాగస్వామ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో 2019లో ప్రారంభించారు. జీఈఎం పోర్టల్‌లో ‘స్వాయత్’ను ప్రారంభించడం ద్వారా సమానావకాశాలను అందరికీ కల్పించేందుకు దోహదపడింది. ఈ కార్యక్రమం అంకుర సంస్థలు, ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలు, సూక్ష్మ-చిన్న తరహా సంస్థలు, స్వయం సహాయక బృందాలు, వెనుకబడిన వర్గాలకు చెందిన యువతను నేరుగా మార్కెట్‌తో అనుసంధానం చేయడంలో కీలక పాత్ర పోషిస్తోంది. క్షేత్రస్థాయి విక్రేతలకు శిక్షణ, వారిని అనుసంధానం చేయడం, మహిళల్లో వ్యవస్థాపకతను పెంపొందించడం, ప్రభుత్వ సేకరణలో భాగస్వామ్యాలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని భారత వాణిజ్య, పారిశ్రామిక మండళ్ల సమాఖ్య (ఫిక్కీ) మహిళా సంస్థ (ఫిక్కీ-ఎఫ్ఎల్వో)తో జీఈఎం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. 9,500 మంది మహిళా పారిశ్రామికవేత్తలతో కూడిన ఫిక్కీ-ఎఫ్ఎల్వో ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలు ప్రభుత్వ కొనుగోలుదారులతో నేరుగా లావాదేవీలు నిర్వహించే అవకాశాన్ని పొందారు. దీని వల్ల ఉత్పత్తులకు మెరుగైన ధరలు లభించడంతోపాటు, స్థానికంగా ఉద్యోగావకాశాలు పెరుగుతాయి.జీఈఎం సీఈవో శ్రీ ఎల్. సత్య శ్రీనివాస్ మాట్లాడుతూ, “స్వాయత్ ప్రారంభ సమయంలో కేవలం 6300 మహిళా నేతృత్వంలోని సంస్థలు, 3400 అంకుర సంస్థలు మాత్రమే జీఈఎంలో ఉండగా, నేటి రోజున ఈ సంఖ్య అనేక రెట్లు పెరిగింది. సరైన ఇ-మార్కెట్ అనుసంధానాల ద్వారా అంకుర సంస్థలు రూ. 35,950 కోట్ల విలువైన ఆర్డర్లను పొందగలిగాయి” అని తెలిపారు. జీఈఎంలో 8 శాతం విక్రేతలు మహిళా పారిశ్రామికవేత్తలుగా ఉన్నారని, 1,77,786 మహిళల నేతృత్వంలోని సూక్ష్మ, చిన్న తరహా సంస్థలు నమోదయ్యాయని ఆయన వివరించారు. వీటి ద్వారా రూ.46,615 కోట్ల ఆర్డర్ విలువను పూర్తిచేశారని తెలిపారు.ఫిక్కీ-ఎఫ్ఎల్వో అధ్యక్షురాలు శ్రీమతి జోయశ్రీ దాస్ వర్మ మాట్లాడుతూ, “డిజిటల్ వేదికలు మహిళా పారిశ్రామికవేత్తల కోసం అవకాశాలను ప్రజాస్వామ్యీకరించాయి. మహిళల నేతృత్వంలోని సంస్థలను ప్రోత్సహించేందుకు శిక్షణ అత్యంత అవసరం” అని అన్నారు.ప్రాథమికంగా స్వాయత్ గా మొదలైన ఈ కార్యక్రమం ఇప్పుడు ‘అంకుర సంస్థల రన్ వే’గా, ప్రత్యేక సంస్థలతో ‘ఉమేనియా’ ప్రవేశ ద్వారంగా మారింది. ప్రవేశ అవరోధాలను తొలగించడం ద్వారా, జీఈఎం వేదికపై 29,000కు పైగా అంకుర సంస్థలు వ్యాపార అవకాశాలను పొందాయి. లక్ష అంకుర సంస్థలను పోర్టల్‌తో అనుసంధానం చేయాలన్న లక్ష్యంతో జీఈఎం ముందుకెళ్తోంది.క్షేత్రస్థాయిలో మహిళా నేతృత్వంలోని సూక్ష్మ, చిన్నతరహా సంస్థలు, ఎఫ్‌పీవోలు, స్వయంసహాయక బృందాలు, అంకుర సంస్థలు, సహకార సంఘాలతో కలిసి పోర్టల్ లో ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తల సంఖ్యను రెట్టింపు చేయాలని, దేశవ్యాప్తంగా మహిళల వాటాను ప్రస్తుత 3.78% నుండి మరింత పెంచాలని జీఈఎం లక్ష్యంగా పెట్టుకుంది.




# సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 27వ తేదీ పోలింగ్ సందర్భంగా నిషేధాజ్ఞలు

సైబరాబాద్/నగరనిజం: సార్వజనిక శాంతి, భద్రతలను పరిరక్షించేందుకు, సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో బి.ఎన్.ఎస్.ఎస్. సెక్షన్ 163 ప్రకారం నిషేధాజ్ఞలు విధించబడినట్లు అవినాష్ మోహంతి, ఐ.పి.ఎస్., పోలీసు కమిషనర్, సైబరాబాద్, ఒక ప్రకటనలో తెలిపారు. 27-02-2025న జరుగనున్న తెలంగాణా శాసనమండలి ద్వైవార్షిక ఎన్నికల నేపథ్యంలో,మెదక్-నిజామాబాద్-అదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల మరియు ఉపాధ్యాయుల నియోజకవర్గాలకు సంబంధించిన పోలింగ్ జరుగుతున్న జిల్లా పరిషత్ హై స్కూల్ పోలింగ్ కేంద్రం, రామచంద్రపురం వద్ద 100 మీటర్ల వ్యాసార్థంలో 5 లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తుల గుంపుగా కూడుకోవడం నిషేధించబడింది. ఈ నిషేధాజ్ఞ 27-02-2025న ఉదయం 06:00 గంటల నుండి సాయంత్రం 18:00 గంటల వరకు అమలులో ఉంటుంది. సామాన్య ప్రజలు ఈ ఆదేశాలను పాటించాలి, లేకపోతే ఉల్లంఘనకు సంబంధించి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. సైబరాబాద్ పోలీసు కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా ఎల్లమ్మ తల్లి పండుగ





కొల్లాపూర్ ఫిబ్రవరి 25 ( నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ఎంతో ఘనంగా నిర్వహించే ఎల్లమ్మ తల్లి పండుగలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. ఎల్లమ్మతల్లి ఆలయం నిర్మాణానికి 5 లక్షల రూపాయలు గతంలో విరాళం ఇచ్చినందున ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. నూతనంగా నిర్మించిన ఆలయ నిర్మాణాన్ని పరిశీలించి, చాలా అద్భుతంగా నిర్మించారని అతల్లి ఆశీస్సులు ఎప్పుడూ ఈ ప్రాంత ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించే ఎల్లమ్మ తల్లి పండుగలో ప్రజలందరు పడి పంటలతో సంతోషంగా ఉండాలని అ అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని ఆ ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కట్ట మైసమ్మ విగ్రహంను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- మరికల్‌లో రాస్తారోకో,ర్యాలీ



నారాయణపేట, ఫిబ్రవరి 25, ( నగర నిజం ): నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు కట్టపైన కట్ట మైసమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే చర్యలు తీసుకోవాలంటూ మరికల్ మండలం అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యం లో మరికల్ పట్టణ కేంద్రంలో భారీ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఇందిరా గాంధీ చౌరస్తాలో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా నాయకులు ఎస్. సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ మరికల్ పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువు కట్ట పైన ఉన్న కట్ట మైసమ్మ విగ్రహం ను ధ్వంసం చేసిన వారి పైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మండల్ నాయకులు ఎల్,రాములు, అయ్యప్ప, పండ్ల సురిటి చంద్రశేఖర్, మహేష్ కుమార్, మంగలి వేణుగోపాల్, కట్ట మైసమ్మ విగ్రహం ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మరికల్ ఎస్సై రాములు మాట్లాడుతూ కట్టమసిమ్మ విగ్రహం ధంసం చేసిన వారిపై విచారణ జరిపించి, వారిని పట్టుకుంటామన్నారు. రాస్తారోకోను విరమించారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయస్థాయి నెట్బాల్ పోటీలకు గిరిజన గురుకులం విద్యార్థులు



నారాయణపేట,ఫిబ్రవరి 25, ( నగరనిజం):హర్యానా నెట్ బాల్ సంఘం మరియు జాతీయ నెట్ బాల్ క్రీడ సమైక్య సంయుక్తంగా ఫిబ్రవరి 26 నుండి 28 వరకు సీనియర్ సెక్టార్ స్కూల్ కలంగా భవాని హర్యానాలో నిర్వహించే 3వ జూనియర్ ఫాస్ట్ 5 జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలలో తెలంగాణ జట్టు తరపున పాల్గొనుటకు గాను స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో చదువుతున్న బాలరాజు రాకేష్ లు ఎంపికయ్యారు అలాగే 1నుండి 3 మార్చ్ వరకు నిర్వహించే 1 వ జూనియర్ మిక్స్ జాతీయస్థాయి నెట్బాల్ పోటీలలో పాల్గొనటానికి త్రిశాంత్ హరీష్ లు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ రాజారాం తెలిపారు ఈ క్రీడాకారులు ఎంపిక పట్ల పిడి నిర్మల్ కోచ్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్ పిఈటి ఆంజనేయులు వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ సాంబయ్య నాయక్ ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# మార్చి 2వ తేదీ వనపర్తికి రానున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



కొల్లాపూర్ ఫిబ్రవరి 25 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) మంగళవారం ముఖ్యమంత్రిని కలిసిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, వనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ...వచ్చే నెల మార్చ్ 2వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తి నియోజకవర్గానికి రానున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ క్రమంలో మంగళవారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్యమంత్రి రాక సందర్భంగా వనపర్తిలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలను వారు ముఖ్యమంత్రికి అందజేశారు. ముఖ్యమంత్రి రాకతో వనపర్తిలో దాదాపు 1000 కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరగనున్నట్లు వారు పేర్కొన్నారు.

# ప్రైవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించాలి : ఎంఈఓ బి.శ్రీనివాసులు



కొల్లాపూర్ ఫిబ్రవరి 25 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) ప్రాథమిక పాఠశాలలో చదువుకున్న విద్యార్థులే శాస్త్రవేత్తగా మారారనిప్రాథమిక పాఠశాలలో వారి పిల్లలను ప్రాథమిక పాఠశాలలో చదివించి గొప్ప శాస్త్రవేత్తగా తయారుచేసిన ఆ పాఠశాల విద్యార్థుల తల్లితండ్రులకు ఘనంగా సన్మానించిన పాన్ గల్ మండల విద్యాధికారి శ్రీనివాసులు ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేసినప్పుడే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కలిగిస్తుందని పాన్గల్ మండల విద్యాధి అధికారి శ్రీనివాసులు అన్నారు. పానగల్ మండలం తెల్ల రాళ్లపల్లి తండాలో మంగళవారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పానగల్ మండల విద్యాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ... ప్రైవేట్ పాఠశాలలు దీటుగా ప్రైవేట్ పాఠశాలలు పనిచేసినప్పుడే ప్రభుత్వ పాఠశాల మీద నమ్మకం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. తెల్లరాళ్లపల్లి తండా చెందిన ప్రాథమిక పాఠశాలలో ఎంతోమంది విద్యార్థులను శాస్త్రవేత్తగా వైద్య అధికారులుగా ఉపాధ్యారంగాలుగా ఉన్నంత స్థాయిని తీర్చిదిద్దిన ప్రాథమిక పాఠశాలనని గుర్తు చేశారు. విద్యాభిమానింగా పాఠశాల దాతగా నిలిచిన బాల్య నాయక్ కుమారులు ఇదే పాఠశాలలో చదివి శాస్త్రవేత్తగా, ఇంజనీరింగ్ అధికారిగా చదివి ప్రయోజనకుడు అయిన ఘనత ఈ పాఠశాలలో ఉందని గుర్తు చేశారు అందుకోసం ప్రైవేట్ ప్రైవేట్ పాఠశాపాఠశాలలను దీటుగ ప్రభుత్వ పాఠశాలలు పనిచేసినప్పుడే ఈ నమ్మకం కలిగిస్తుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ప్రైవేట్ పాఠశాలలను వదిలి ప్రభుత్వ పాఠశాలలను చదివించాలని ఆయన కోరారు. ఆ పాఠశాలలో ఒకటో తరగతి విద్యార్థి శివమణి వివిధ రాష్ట్రాల పేరు రాజధాని లో పేర్లు చక్కటికి చదివి వినిపించడం అక్కడ పాఠశాల విద్యార్థులు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీ డబ్బులు తక్షణమే విడుదల చేయాలి: జల్లాపురం సురేందర్ వ్యవసాయ కార్మిక సంఘం



కొల్లాపూర్ ఫిబ్రవరి 25 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)కొల్లాపూర్ మండలం, అమరగిరి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం పది మందితో నూతన కమిటీ ఎన్నిక. ఈ కమిటీ సమావేశం జి వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులు జి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి మల్లయ్య, ఉపాధ్యక్షులు కురుమయ్య, సహాయ కార్యదర్శి నాగరాజు, సభ్యులు అంకమ్మ, దేవమ్మ, మైసమ్మ, శివుడు, వెంకటయ్య, తిప్పన్న. ఈ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం కొల్లాపూర్ మండల ఉపాధ్యక్షులు జల్లాపురం సురేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రజలు గత 2022 వ సంవత్సరం నుండి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేయడం జరిగింది. కానీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ, కుంటి సాకులు చెబుతూ ఇప్పటివరకు చాలామందికి కూలీ డబ్బులు కూలీలకు ఇవ్వలేదని అన్నారు. కాబట్టి తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనిచేసిన కూలీలకు డబ్బులు విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల మండలంలో ఉపాధి హామీ కూలీలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు..

# పదవ తరగతి పరీక్షల నిర్వహణలో పొరపాట్లకు తావివ్వకూడదు

- మార్చి 21 నుంచి 10వ తరగతి పరీక్షలు
- జిల్లాలో 69 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- జిల్లాలో పదవ తరగతి పరీక్షలు రాయనున్న 12903 విద్యార్థులు
- పరీక్ష కేంద్రాలోకీ ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదు
- అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 నగర నిజం : వికారాబాద్ జిల్లా లో జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణ లో ఎలాంటి పొరపాట్ల కు తావివ్వకుండ సజావుగా నిర్వహించేందుకు చీఫ్ సుఫరింతెన్దేంట్లు పూర్తి బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.మంగళవారం సమావేశం హాలు నందు విద్యా శాఖ అధ్వర్యంలో చీఫ్ సుపరింటేన్దేంట్లు మరియు మండల విద్యాదికారులకు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లా లో జరిగే 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పదవ తరగతి పరీక్షలు మార్చి21.03.2025 నుండి ప్రారంభం అవుతాయని,జిల్లా లో 69 పరీక్ష సెంటర్ లు ఏర్పాటు చేయడం జరుగిందని, ఉదయం9.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని, విద్యార్థులందరూ వారి వారి హాల్ టికెట్లు సరిచూసుకోవాల్సిందిగా కోరడమైనది, అదేవిధంగా విద్యార్థులందరూ పరీక్ష కేంద్రాలను ఒకరోజు ముందుగానే సందర్శించి ,ప్రతిరోజు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సిందిగా సూచించారు. విద్యార్థులు మరియు పరీక్షలను నిర్వహించే అధికారులు, సిబ్బంది ఎలాంటి ఎలక్ట్రికల్ వస్తువులు మరియు సెల్ ఫోన్లు ఎట్టి పరిస్థితుల్లోను తీసుకు రాకూడదని సూచించారు. పరీక్ష కేంద్రంలో మరియు పరిసరాల్లో సెల్ ఫోన్ లు పూర్తిగా నిషేదించినట్లుగా తెలిపారు.పదవ తరగతి పరీక్షలకు 6450 బాలురు , 6453 మంది బాలికలు, మొత్తం 12903 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ఎక్కడ కూడా చిన్న సమస్య రాకుండా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వెళ్లాలని, పరీక్షలకు సంబంధం లేని వ్యక్తులు ఎవరిని కూడా పరీక్ష హాలు లోకి అనుమతించరాదని, మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వరాదని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరాదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో ఫర్నిచర్ , త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు అన్ని సౌకర్యాలు ఉండేలాచూడాలన్నారు. పదవ తరగతి పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశం లో అదనపు కలెక్టర్ సుదీర్,డిఈఓ రేణుకాదేవి, రామ్ రెడ్డి ఏ సి జి ఇ , మండల విద్యాదికారులు , ప్రదానోపాధ్యాయు లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా

- హెచ్ యూ జే నాయకులకు మంత్రి కొండా సురేఖ హామీ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 నగర నిజం : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తానని అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యూజే-టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు మంత్రి కొండా సురేఖను కలిశారు. ఈ సందర్భంగా హెచ్‌యూజే 2025 మీడియా డైరీని మంత్రికి అందజేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను హెచ్ యుజే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, జగదీశ్వర్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వం హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల కొత్తగా ఇస్తున్న హెల్త్ కార్డులతో కలిపి జర్నలిస్టులకు హెల్తు కార్డులు ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో ప్రతి జర్నలిస్టుకు ప్రతి ఏటా రూ.10 లక్షల హెల్త్ ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. రైతు బీమా మాదిరి అక్రిడేషన్ కార్డు ఉన్న జర్నలిస్టులందరికీ జర్నలిస్టు బీమా అమలు చేయాలని మంత్రిని కోరారు. ఏదేని కారణంతో జర్నలిస్టులు చనిపోతే వారి కుటుంబాలకు కనీసం రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలు అందేలా జీవిత బీమా పథకం తీసుకురావాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కొండా సురేఖ జర్నలిస్టుల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా లేఖ రాస్తానని హామీ ఇచ్చారు. వరంగల్ ఇంచార్జీ మంత్రి అయిన ఐ అండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిో కూడా జర్నలిస్టుల సమస్యలపై చర్చిస్తానని చెప్పారు. ఇండ్ల స్థలాల సమస్య విషయంలో సీఎం నిర్ణయానికి అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ యు జే కార్యవర్గ సభ్యులు, సీనియర్ మహిళా జర్నలిస్టులు కంచి లలిత, పెద్దిరెడ్డి విజయ తదితరులు మంత్రి కొండా సురేఖకు శాలువా కప్పి సన్మానించారు. మంత్రిని కలిసిన వారిలో హెచ్‌యూజే వర్కింగ్ ప్రెసిడెంట్ గండ్ర నవీన్, కోశాధికారి బట్టిపాటి రాజశేఖర్, నాయకులు చిట్యాల మధుకర్, క్రాంతి, కొడవటి నవీన్, పూర్ణచందర్, రాజు, రేణయ్య తదితరులు ఉన్నారు.

# దివ్యాంగుల సంక్షేమ శాఖ కమిషనర్ బి.శైలజను తక్షణమే సస్పెండ్ చేయాలి

- వికలాంగుల రాజ్యాధికార సాధన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బిజ్వార్ నగేష్ గౌడ్



నారాయణపేట, ఫిబ్రవరి 25, ( నగర నిజం): గత 14 సంవత్సరాల నుండి వివిధ హోదాల్లో పని చేస్తూ దివ్యాంగుల సంక్షేమ శాఖను విస్మరిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న దివ్యాంగుల సంక్షేమ శాఖ కమిషనర్ కి శైలజ తక్షణమే సస్పెండ్ చేసి అరెస్టు చేసి ఆమె నుండి అవినీతికి పాల్పడిన దాదాపు 40 కోట్ల రూపాయలు రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు మంగళవారం ఉట్కూరులో ఏర్పాటు చేసిన విలేఖరు ల సమావేశంలో నాగేష్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో ఉన్నటువంటి అనేక కులాలు, మతాలు జాతులలో వెనుకబడిన జాతి ఏదైనా ఉంది అంటే అది ఒక వికాలంగా జాతి మాత్రమే కాళ్లు కళ్ళు చేతులు లేక అన్నము రామచంద్ర అంటున్న మా కొరకు గత ప్రభుత్వం ఇచ్చిన అరకొర నిధులు కూడా దాదాపు 40 కోట్ల పైగా అవినీతి జరగడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అవినీతి వెనుక గత పాలకుల హస్తం కూడా ఉందని ఈమెను అరెస్టు చేస్తే అందరూ బయటకు వస్తారని అన్నారుగతంలో దాదాపు 45 వేల మోటార్ సైకిల్ కొనుగోలు కొనుగోలు చేస్తే అవి ఎవరికి ఇచ్చిన లబ్ధిదారుల వివరాలు కూడా వెబ్సైట్లో పెట్టకపోవడం చూస్తే ఇది అవినీతికి పాల్పడినట్లేనని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ శాఖకు సంబంధించిన ఫైల్స్ అన్ని దాదాపు 90% వరకు మాయం చేసిన ఘనత శైలజ కే దక్కుతుందని అన్నారు ముత్తినేని వీరయ్య గారి చెప్పడం వెనుక నిజం ఉందని అన్నారు.కావున ఈమె తక్షణమే అరెస్టు చేసి ఈమె స్థానంలో నూతనంగా ఒక ఐఏఎస్ ఆఫీసర్ నియమించి ఇప్పటికైనా మా సంక్షేమ శాఖలో అసలైన దివ్యాంగులకు న్యాయం జరగాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్
- ఆటోలకు త్వరలో నంబర్ కోడ్ ఇవ్వడం జరుగుతది.
- ప్యాసింజర్ల దగ్గర ఎక్కువ డబ్బులు వసూలు చేయరాదు.
- ప్యాసింజర్లను పరిమితికి మించి ఆటోలో ఎక్కించుకోరాదు.



నారాయణపేట, ఫిబ్రవరి 25, ( నగర నిజం):నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆటో డ్రైవర్లకు మంగళవారం సాయంత్రం ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఎస్పీ కార్యాలయంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రతి ఒక్క ఆటో డ్రైవరు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అలాగే ప్యాసింజర్ల వద్ద ఎక్కువ చార్జ్ తీసుకోవడం జరుగుతుందని నా దృష్టికి వచ్చినందున ప్రతి ఒక్కరూ జిల్లా కేంద్రంలో ఒకే రేటు పై డబ్బులు తీసుకోవాలని సూచించారు. ఇకనుండి త్వరలో ప్రతి ఒక్క ఆటోకు ఆటో కోడ్ నెంబర్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఆటోలలో స్కూల్ పిల్లల్ని లేదా ప్యాసింజర్లను, కూలీలను పరిమితికి మించి ఎక్కించుకోరాదని సూచించారు. ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ తప్పకుండా యూనిఫామ్ ధరించాలని, సరే బజార్ తో పాటు పట్టణంలోని రద్దీ గల ప్రాంతాలలో ఎక్కడ రోడ్డుపై ఆటోలు ఆపి ట్రాఫిక్ ఇబ్బంది కలిగించరాదని సూచించారు. టౌన్ లో రష్ డ్రైవింగ్ చేయరాదని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని వారికి తగిన గౌరవం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా డ్రైవర్లకు టౌన్ లో డ్రైవింగ్ చేసే సమయంలో ఏమైనా సమస్యల ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వారు సరప్ బజార్ రోడ్ కి వెళ్లడానికి అనుమతి ఇవ్వాలని ఎస్పీ గారిని కోరారు. ఎస్పీ అందుకు సరబ్ బజార్ వన్ వే చేయడం జరుగుతుందని ఎవరైనా వెళ్లాలనుకుంటే ఓల్డ్ బస్ స్టాండ్ నుంచి సరబ్ బజార్ రోడ్లోకి వెళ్లవచ్చు కానీ మెయిన్ చౌక్ నుండి సరబ్ బజార్ కి వెళ్లడానికి వీల్లేదని సూచించారు. వన్ వే ఆ రూట్లో వెళ్లడానికి అవకాశం ఇచ్చినందున ఎస్పీ గారికి ఆటో డ్రైవర్లంత కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ శివ శంకర్, మేఘ గాంధీ, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాయపల్లిలో 26,27 తేదీలలో మల్లన్న స్వామి బ్రహ్మోత్సవాలు

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన గ్రామస్తులు







ఫిబ్రవరి 25,(నగరనిజం ప్రతినిధి) మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం వెంకటయపల్లి గ్రామంలో మైలారం మల్లన్న స్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 26,27న రెండు రోజులపాటు జరగనున్నాయి.26వ తేదీ రాత్రికి మల్లన్న స్వామి కళ్యాణం ఉంటుంది.అదే విధంగా 27 తేది శుక్రవారం రోజు ఉదయం బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టమైన గొలుసు తెంపుడు కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలియజేశారు.ఈ గొలుసు తెంపుడు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన వెంకటాయపల్లి గ్రామస్తులు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భారతమ్మ,మాజీ సర్పంచ్ రంగయ్య గౌడ్,బంగారి హన్మంతు,కుమ్మరి వీరేష్,నక్క రఘు,బుదురు యాదయ్య,చీరల రాజు,వడ్ల పాండు,చిన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్లెర్ల ప్రాథమిక పాఠశాలలో ఏఐ పైలెట్ ప్రాజెక్టు ప్రారంభం



నారాయణపేట,ఫిబ్రవరి 25, ( నగర నిజం):నారాయణపేట జిల్లాలో ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు సాంకేతిక విద్యా అందించాలనే ఉద్దేశ్యం తో జిల్లాలోని 10 పాఠశాలలను ఎంచుకోగా అందులో మద్దూర్ మండలం పల్లెర్ల ప్రాథమిక పాఠశాల ఎన్నికైందని అందులోభాగంగా పాఠశాలలోని మూడు నాలుగు ఐదవ తరగతికి చెందిన పది మంది విద్యార్థులకు సాంకేతిక విద్యాపై శిక్షణ అందించడం జరుగుతుంది వీరికి వారానికి రెండు రోజులు 45 నిమిషాల అభ్యసనం కంప్యూటర్ ద్వారా అందిస్తారని ప్రతి వారం విద్యార్థుల యొక్క అభ్యసనను గౌరవ జిల్లా కలెక్టర్ గారు సమీక్షిస్తారని మండల ప్రాథమిక పాఠశాల ప్రదనోపాధ్యాయురాలు పావని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మీ స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు హరిచందన, ప్రణీత, హరి సుదర్శన్ రెడ్డి,సాయి కుమార్ మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అనిల్,హనుమంతు,రాజు నాయక్,రాములు, దేవేందర్ లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏదైనా సాధించాలనే పట్టుదల ఉండాలి

- ఫార్మాస్యూటికల్ సైన్సెస్ రీసెర్చ్ కాలేజ్ చైర్మన్ ములుగు చంద్రశేఖర్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 నగర నిజం : విద్యార్థులకు ఏదైనా సాధించాలనే పట్టుదల ఉండాలని చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.విజన్ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ రీసెర్చ్ కళాశాలలో టెక్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఫార్మసీ విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులను అందించడానికి ఫార్మసీ విభాగాలకు చెందిన విద్యార్థులను ఎంపిక చేసేందుకు ఉచిత ఆన్లైన్ స్కాలర్షిప్ పరీక్ష నిర్వహించింది. పరీక్షలో విజయం సాధించిన వారికి ఉచిత కంప్యూటర్ కోర్సులను అందించనున్నారు.అయితే ఈ సందర్భంగా ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు విజన్ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ %ఽ% రీసెర్చ్ కాలేజ్ చైర్మన్ ములుగు చంద్రశేఖర్ రెడ్డి టెక్స్ అకాడమీకి ధన్యవాదాలు తెలియ జేసారు. ఉచిత కోర్సులకు ఎంపికైనందుకు సాధన శ్రీ,తోయిబుర్ రెహమాన్ మారల్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు విజన్ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ రీసెర్చ్ కాలేజ్ డైరెక్టర్ మేనేజింగ్ కమిటీ కె.ప్రవీణ మాట్లాడుతూ ఇలాంటి ఉచిత స్కాలర్షిప్ పరీక్ష,కోర్సులు, ప్లేస్మెంట్ అందించే డ్రైవ్ల విద్యార్థుల ప్రకాశవంతమైన కెరీర్కు ఖచ్చితంగా సహాయపడతాయని అన్నారు.కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ఉచిత స్కాలర్షిప్ పరీక్ష లో విజయం సాధించిన వారికి,కోర్సులు పూర్తయిన తర్వాత విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తామని, టెక్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో ఉద్యోగులుగా ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ మునిజ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు జీవితంలో నిరంతర కృషి తపనతో ఎన్నోవిజయాలు సాధించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ వైష్ణవి, ప్రొఫెసర్ సుచిత్ర విజన్ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ రీసెర్చ్ కాలేజ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ మైసమ్మ తల్లికి ఘనంగా పూజలు



నారాయణపేట,ఫిబ్రవరి 25, ( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో హరిజనవాడలో ప్రతిష్టాపన చేసిన శ్రీశ్రీశ్రీ మైసమ్మ తల్లిని గ్రామస్తుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి మొక్కులను తీర్చుకున్నారు.

# వర్గీకరణ అమలు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు

- మాదిగ అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలి
- సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర నేత దళిత రత్న సింగిరెడ్డి పరమేశ్వర్ మాదిగ




మహబూబ్నగర్ జిల్లా: నగర నిజం ఫిబ్రవరి 25 ప్రతినిధి (ఎర్రమందు బాలరాజు) మహబూబ్నగర్ జిల్లాలోని మంగళవారం నాడు నిర్వహించిన బుద్ధ భవన్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటుచేసిన మాదిగ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం దీనికి ముఖ్య అతిథిగా వ్యవస్థాపక సభ్యులు రాష్ట్ర నేత దళితరత్న సింగిరెడ్డి పరమేశ్వర్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎస్సీ వర్గీకరణ మీద తీసుకున్న నిర్ణయానికి మాదిగ సంఘాలుగా స్వాగతిస్తున్నాము 30 సంవత్సరాల ఉద్యమాన్ని గౌరవిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ అసెంబ్లీలో మీరు చేసిన ప్రకటన మాదిగ మాదిగ ఉపకులాలకు నూతన ఉత్తేజాన్ని ఇచ్చింది దానికి అనుగుణంగానే ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప కమిటీ వేశారు జ్యూడిషియల్ ప్రకారంగా ఇబ్బందులు రాకుండా సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి శమీమ్ అక్తర్ (ఎస్సీ వర్గీకరణ కమిషన్ చైర్మన్) ఆధ్వర్యంలో జ్యూడిషియల్ కమిటీ కూడా వేశారు. అది కూడా నెల కాలపరిమితి విధించి దీన్ని రిపోర్టు ఆధారంగా మీరు ఏబీసీగా వర్గీకరించి జరుగుతున్న ఉద్యమానికి ముగింపు పలికినందుకు ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని హర్షిస్తున్నాం. మార్చి నెలలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టం చేసి మాదిగ నిరుద్యోగులకు ఎస్సీ నిరుద్యోగులకు ఉద్యోగ నియామకాలు త్వరగా చేపట్టి అన్ని దళిత వర్గాలకు న్యాయం చేకూరాలని తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాము. మాదిగ అమరవీరుల కుటుంబాలకు 5 లక్షల రూపాయలు ఎక్సిగ్రేషియా చెక్కు ద్వారా ప్రకటించినందుకు కృతజ్ఞతలు మంద కృష్ణ కి ఒకటే ఒకటి చెప్పదలుచుకున్నాము మీరు చేసిన ఉద్యమానికి మేము గర్విస్తున్నాం భవిష్యత్ తరాలను ముందుకు తీసుకు పోయే బాధ్యత కూడా మీ మీద ఉంది కాబట్టి మీరు రాజనర్సింహా ని విమర్శించేది నైతిక హక్కు లేదు అని గుర్తు చేస్తున్నాము. మందకృష్ణ మాదిగ ఇప్పటికైనా నీ వైఖరిని మార్చుకొని ఈ జాతిని ఇంకా రెచ్చగొట్టే విధంగా ఉద్యమాలు చేయడం మానుకోకపోతే భవిష్యత్తులో ఈ జాతి నిన్ను జాతి ద్రోహిగా గుర్తించుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం మాదిగ అమరవీరుల జీవితాలతో చెలగాటం ఆడడానికి నీవే ప్రధాన కారణం వాళ్ళ చావుకు ప్రధాన కారణం నువ్వే ఇప్పటికైనా ఆ కుటుంబాలను కాపాడుకోవడానికి మాదిగ జాతి మొత్తం కూడా అండగా ఉండాలని మాదిగ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం మందకృష్ణ మాదిగ మతోన్మాద బిజెపి పార్టీతో నీవు ఏమైనా బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసుకోండి కానీ ఈ జాతికి ద్రోహం చేయకని మరొక్కసారి కూడా గుర్తు చేస్తున్నాం జాతి పట్ల నిజంగా నీకు చిత్తశుద్ధి ఉంటే నువ్వు చేసే ఉద్యమాలు మానుకొని ఒక కృతజ్ఞత సభతో మన జాతిని గౌరవించుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేకంగా గుర్తించుకొని కృతజ్ఞత సభ నిర్వహించి ఈ జాతి ఆత్మగౌరవాన్ని చాటుకోవాల్సిన అవసరం ఉందని కూడా గుర్తు చేస్తున్నాం. అవసరమైతే నిజంగా ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశంలో ఖచ్చితంగా వర్గీకరణకు బిల్లు పెట్టి న్యాయం చేయకపోతే పాలక ప్రభుత్వంపై కూడా ఉద్యమం చేయడానికి సిద్ధపడతామని జాతి మొత్తం ఉద్యమాలకు సిద్ధపడతాం అవుతామని తెలియజేస్తున్నాము.మాదిగ సంఘాల ప్రతినిధులు మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డమీది గోపాలకృష్ణ బహుజన మహనీయుల శోభయాత్ర ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కన్వీనర్ పాతూరు రమేష్, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు బుర్ర సురేష్ మాదిగ, చెక్కల దినేష్ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు, పడకంటి యాదగిరి వర్కింగ్ ప్రెసిడెంట్, కొమ్మూరు గిరి కార్యదర్శి, శిరసాని నరసింహులు యువజన నాయకులు, విద్యార్థి నాయకులు జీవరత్నం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 2న వనపర్తి నియోజకవర్గంలో సీఎం పర్యటన

- ప్రజా పాలనలో అభివృద్ధి లక్ష్యంగా భారీ ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడానికి రాక







హైదరాబాద్ : నగర నిజం ఫిబ్రవరి 25 (ప్రతినిధి ఎర్రమందు బాలరాజు) హైదరాబాదు లోని మంగళవారం నాడు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి వనపర్తి నియోజకవర్గం పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి , వనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు భూమి పూజలు చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి వచ్చే నెల మార్చ్ 2వ తేదీన రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తి నియోజకవర్గానికి రానున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు ఈ క్రమంలో మంగళవారం నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్యమంత్రి రాక సందర్భంగా వనపర్తిలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలను వారు ముఖ్యమంత్రి కి అందజేశారు ముఖ్యమంత్రి రాకతో వనపర్తిలో దాదాపు 1000 కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరగనున్నట్లు ఎమ్మెల్యే, పార్లమెంటు సభ్యులు ,వారు పేర్కొన్నారు.

# కోయిల్ సాగర్లో 40 మంది విద్యార్థులకు,ప్యాడ్లు పెన్నులు,పంపిణీ

**తాము చదువుకున్న పాఠశాలకు గుర్తుగా ప్యాడ్లు,పెన్నులుపంపిణీ చేసిన చందుగౌడ్ మరియు చంద్రకళ,శ్రీనివాస్ గౌడ్ దంపతులు**



ఫిబ్రవరి 25, (నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకుడు చందు గౌడ్, సోదరిమని చంద్రకళ,శ్రీనివాస్ గౌడ్ దంపతులు కూడా ఈ గ్రామంలోనే చదువును పూర్తి చేసుకున్న విషయం గుర్తు చేసుకుంటూ మార్చిలో జరగబోయే పదవ తరగతి విద్యార్థులకు తన వంతు సహాయంగా 40 మంది విద్యార్థులకు,ప్యాడ్లు,పెన్నులు,పంపిణీ చేయడం జరిగింది.అనంతరం పాఠశాల హెచ్ఎం రమేష్ నాయక్ మాట్లాడుతూ శ్రమ పట్టుదలతో చదువుకొని,జిల్లా స్థాయిలో ఉత్తీర్ణులై పాఠశాలకు గ్రామానికి,తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రాఘవేందర్, రామకృష్ణారెడ్డి, పిటి.కనకప్ప, సుదర్శన్,స్వరూపు రాణి తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీబీ చైర్మన్ని కలిసిన దేవరకద్ర సింగిల్ విండో చైర్మన్ డోకూర్ నరేందర్ రెడ్డి

**6నెలల పదవీకాలం పొడిగించినందుకు డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డికి సన్మానం**



ఫిబ్రవరి 25,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర సింగల్ విండో చైర్మన్ డోకుర్ నరేందర్ రెడ్డి డీసీసీబీ చైర్మన్ మామిళ్ల విష్ణువర్ధన్ రెడ్డిని మంగళవారం రోజు మర్యాదపూర్వకంగా కలిశారు.ఆరు నెలలు పదవి కాలం పొడిగించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ,డీసీసీబీ చైర్మన్ మామిళ్ల విష్ణువర్ధన్ రెడ్డికి శాలువతో దేవరకద్ర సింగిల్ విండో చైర్మన్ నరేందర్ రెడ్డి సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవి కాలం పొడిగించడం వలన సహకార రంగాల అభివృద్ధికి మరింతగా కృషి చేస్తామని తెలియజేశారు.

# పది,ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు

**పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్**
**పరీక్ష కేంద్రాల వద్ద అత్యవసర మందుల ఏర్పాటు.**
**పరీక్ష కేంద్రాల్లో పొరపాట్లు జరుగుతే విధులు నిర్వహించే అధికారులపై చర్యలు**
**వసతిగృహాలలో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి**
**వసతి గృహాలకు ఒకే విధమైన కలర్ వేయించాలి**
**పారిశుద్ధ్య పనులపై కలెక్టర్ ఆరా**
**వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి**
**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా, సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 10వ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణ, త్రాగునీరు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మరమ్మత్తులు, ఉపాధి హామీ పథకం అమలు, వసతి గృహాల తనిఖీ, ధరణి అంశాలపై మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, ఎంపిడిఓ లతోసమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలన్నారు.ప్రశ్నాపత్రాలను భద్రపరిచేందుకు పోలీస్ స్టేషన్ల గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని ఆయన అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమించాలని వైద్యాధికారికి సూచించారు. అదేవిధంగా ఫర్నిచర్ , త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని పరీక్షా సమయాలకు అనుగుణంగా బస్సులను నడిపించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసేందుకు వీలుగా ఒక ఫ్లైయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించడం జరిగిందని ఆయన అన్నారు. పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి పొరపాట్లు జరిగిన విధులు నిర్వహించే అధికారులపై చర్యలు తప్పవని తప్పవని కలెక్టర్ తెలిపారు. పహాని స్కానింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. తహసిల్దార్ కార్యాలయాల్లో 2000-2015 సంవత్సరం మధ్యలో వున్న ప్రతి పహనినీ గ్రామాల వారీగా స్కాన్ చేయాలని చేయాలన్నారు.వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. అవసరం మేరకు బోర్లు, మోటార్ల మరమ్మత్తులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. త్రాగునీటి సరఫరా లో ఏవైనా ఇబ్బందులుంటే క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ వసతి గృహాలను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. త్రాగునీరు, బియ్యం, కూరగాల నాణ్యతను పరిశిలించాలన్నారు.వసతి గృహాలకు ఒకే విధమైన కలర్ వేయించాలని కలెక్టర్ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మరమ్మత్తుల పనులు నాణ్యతతో చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. భవనాల్లో లీకేజ్ లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జాతీయ ఉపాధి హామీ పథకం లో చేపట్టే పనులు, పారిశుధ్య పనులపై కలెక్టర్ ఆరా తీశారు.జిల్లా సమన్వయ సమావేశంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, ఆర్డిఓ వాసుచంద్ర, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎం.శంకర్ నాయక్, డిఈఓ రేణుకాదేవి, డిఆర్డిఓ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఇఇ చల్మారెడ్డి తో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# -మహా కుంభమేళా చారిత్రక ఘట్టం - బీజేపీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్

**స్థానిక నేతలతో కలిసి మహా కుంభమేళాకు వెళ్లిన కొండా పరమేష్ గౌడ్**



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 25(నగరనిజం ప్రతినిధి):ప్రయాగ్ రాజ్ వేదికగా జరిగిన మహా కుంభమేళా చారిత్రక ఘట్టమని శంషాబాద్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ అభిప్రాయపడ్డారు.144 ఏళ్లకు ఒకసారి వచ్చే మహా కుంభమేళాకు ప్రపంచవ్యాప్తంగా 60 కోట్లకు పైగా భక్తులు తరలిరావడం చరిత్రలో కనీ వినీ ఎరుగనిదని పేర్కొన్నారు. మహా కుంభమేళాను పురస్కరించుకొని త్రివేణి సంఘంలో గంగా స్నానం ఆచరించడంతో తమ జీవితం ధన్యమైందని చెప్పారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి మహా కుంభమేళాకు వెళ్లారు. ఈ మేరకు త్రివేణి సంగమంలో గంగా స్నానం ఆచరించిన పరమేష్ గౌడ్... కాశీ విశ్వనాథుడితో పాటు అయోధ్య బాల రాముడి ఆలయాన్ని సందర్శించి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కొండా పరమేష్ గౌడ్.... మహా కుంభమేళాను పురస్కరించుకొని యుపీ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ యోగి విస్తృత ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. చరిత్రలో కనీ వినీ ఎరుగని రీతిలో జరిగిన మహా కుంభమేళా కు 60 కోట్లకు పైగా భక్తులు తరలిరావడం చారిత్రక ఘట్టమన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడిచిన 10 ఏళ్లలో హిందువుల్లో చైతన్యం వచ్చిందని, ఇందుకు మహా కుంభమేళాకు 60 కోట్లకు పైగా జనం తరలి రావడమే నిదర్శనం అన్నారు. మహా కుంభమేళాకు తెలుగు రాష్ట్రాల నుండి సైతం భక్తులు వేలాదిగా తరలిరావడం శుభసూచకమన్నారు. చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే మహా కుంభమేళా లో తాము పాల్గొనడం ఆనందంగా ఉందని కొండా పరమేష్ గౌడ్ పేర్కొన్నారు. కోట్లాదిమంది తరలివచ్చిన కుంభమేళాను గ్రాండ్ సక్సెస్ చేయడంలో ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం సఫలీకృతమయిందన్నారు. అదేవిధంగా కుంభమేళాకు తరలి వచ్చిన కోట్లాదిమంది ప్రజలకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ అధికారులతో పాటు పోలీసు అధికారులు,సిబ్బంది నిర్విరామంగా శ్రమించారని కొండా పరమేష్ గౌడ్ ప్రశంసించారు.మహా కుంభమేళాను దర్శించుకున్న వారిలో స్థానిక నేతలు రేనట్ల అశోక్ గౌడ్, రాజు గౌడ్ తదితర నేతలు ఉన్నారు.

# ఆన్లైన్ వేలంపాటలో 9999 నంబర్ కు భారీ ధర

**జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 నగర నిజం :వికారాబాద్ జిల్లాలోని పరిగి యూనిట్ కార్యాలయం నందు ఆన్ లైన్ లో నిర్వహించిన వేలం పాటలో ' 9999 ' నంబర్ కి ఈ సారి భారీ ధర పలికింది ఈ వేలం పాటలో '9999 ' నంబర్ కి గిరిజపురం మాధవ రెడ్డి 4,55,450 (నాలుగు లక్షల యాబై ఐదు వేల నాలుగు వందల యాబై) రూపాయల కి వేలం పాట ద్వారా నంబర్ ను దక్కించుకున్నట్లు జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి తెలిపారు. కొత్త సిరీస్ ప్రారంభం కావడంతో ఈ సారి పరిగి యూనిట్ కార్యాలయంకు 7,17,149 రూపాయల భారి ఆదాయం లభించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు



**జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 నగరనిజం : వికారాబాద్ జిల్లాలో మార్చి 5 నుండి 25 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్ తెలిపారు.మార్చి 5 నుండి మార్చి 25 వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు 29 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్ పరీక్షలో 16439 మంది పరీక్షలకు హాజరు హాజరవుతారని, ఇంటర్ మొదటి సంవత్సరంలో 7914 విద్యార్థులు ఉండగా ఇందులో జనరల్ 6418, వృత్తి విద్యలో 1496 మంది పరీక్షలు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరంలో 6963 మంది విద్యార్థులుండగా 5589 మంది జనరల్ కాగా 1374 మంది వృత్తి విద్య కోర్సు కు సంబంధించిన విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని అదేవిధంగా ఇంటర్ రెండవ సంవత్సరం ప్రైవేట్ విద్యార్థులు జనరల్ కు సంబంధించి 1562 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన తెలిపారు.

# పరమశివుడి ఆశీస్సులతో ప్రజలు చల్లగా ఉండాలి- చెక్కల ఎల్లయ్య ముదిరాజ్-

**పెద్దషాపూర్ శివాలయం లో ఘనంగా మొదలైన శివరాత్రి వేడుకలు**
**హోమంలో పాల్గొన్న ఆలయ కమిటీ నేతలు చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, దేవులపల్లి సత్యనారాయణ గౌడ్, చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్**
**నేటి శివరాత్రి వేడుకలకు విస్తృత ఏర్పాట్లు**







రాజేంద్రనగర్, ఫిబ్రవరి 25(నగరనిజం ప్రతినిధి):మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పరమశివుడి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పెద్ద షాపూర్ శివాలయం ఆలయ కమిటీ నేత చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ ఆకాంక్షించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయం వద్ద విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ లోని శివాలయం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల కోసం అందంగా ముస్తాబయింది.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా హోమం కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ నేతలు చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, దేవులపల్లి సత్యనారాయణ గౌడ్, చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ తదితర నేతలు ఈ హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం శివరాత్రి వేడుకల కోసం శివాలయం వద్ద చేపట్టిన ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చెక్కల ఎల్లయ్య ముదిరాజ్.... పెద్ద షాపూర్ గ్రామస్తులకు మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్షలు బూనిన భక్తులంతా భక్తిశ్రద్ధలతో స్వామివారి దర్శనం చేసుకోవాలని ఆయన సూచించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయం వద్ద విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ప్రజలంతా సహకరించాలని చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ క్రీడాకారుడికి ఆర్థిక సహాయం అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం :ఫిబ్రవరి 25,(నగర నిజం ప్రతినిధి):ఎదులాపురం ఖమ్మం మున్సిపాలిటీ,వరంగల్ క్రాస్ రోడ్ కి చెందిన వేమన.శ్రీనివాస్ కుమారుడైన వేమన.వర్షిత్ ఇటీవల రాష్ట్ర స్థాయి లో పలు బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొని సింగిల్స్, డబుల్స్ మరియు మిక్స్ డబుల్స్ విభాగాల్లో అద్భుతమైన ప్రదర్శన ప్రదర్శించి విజేతగా నిలిచి పలు విభాగాల్లో బంగారు,కాంస్య పతకాలను సాధించాడు.వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి కొంత ఇబ్బందికరంగా ఉన్న, వర్షిత్ అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తున్నాడు. వార్షిత్ ప్రతిభ గుర్తించి తల్లిదండ్రులు హైదరాబాద్ లోని అకాడమీ లో బ్యాడ్మింటన్ శిక్షణను ఇప్పిస్తూ ఈ క్రమం లో సహాయం కావాలని దాతలను కోరగా,వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి తన వంతు సహాయంగా బ్యాడ్మింటన్ కిట్ నిమిత్తం,పది వేల రూపాయలు(10,000/-)నగదును ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఆర్థిక సహాయంగా అందించారు.భవిష్యత్తులో మరెన్నో అద్భుతమైన విజయాలను సాధించాలని వారు కోరారు.వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కల్లెం.శేష్ రెడ్డి,కోక్కు.రాజు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ జన సమితి నేలకొండపల్లి మండల అధ్యక్షుడిగా వాసం రాజేంద్ర ప్రసాద్



ఖమ్మం :ఫిబ్రవరి 25,(నగర నిజం ప్రతినిధి ):తెలంగాణ జన సమితి నేలకొండపల్లి మండల అధ్యక్షుడిగా వాసం రాజేంద్ర ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నిన్న ఖమ్మంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకర్రావు ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండలం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వాసం రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నేలకొండపల్లి బాధ్యతలు అప్పగించిన జిల్లా ఇన్చార్జి గోపగాని శంకర్రావు కి ఎమ్మెల్సీ ప్రో.కోదండరాం సార్ కి జిల్లా నాయకులు బెల్లంకొండ నాగేశ్వరావు సర్దార్ రాజేందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# కార్యకర్త అంత్యక్రియలో పాల్గొన్న బిఆర్ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు - పద్మా దేవేందర్ రెడ్డి-





(హవేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి)ఫిబ్రవరి 25. మెదక్ జిల్లా నార్సింగి మండలం జప్తి శివనూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త ధ్యానబోయిన బాలమల్లయ్య రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకున్న పద్మా దేవేందర్ రెడ్డి తాజా మాజీ ఎమ్మెల్యే మెదక్ బాల మల్లయ్య అంత్య క్రియలలో పాల్గొని భౌతిక ఖాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నార్సింగి జడ్పీటీసీ కృష్ణా రెడ్డి బిఆర్ఎస్ పార్టి శంకరంపేట మండల అధ్యక్షులు పట్లోరి రాజు మరియు నార్సింగి మండల అధ్యక్షులు కుమ్మరి బాబు అలాగే నార్సింగి మండల వైస్ ఎంపీపీ సుజాత శంకర్, మీర్జాపల్లి తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి శేరిపల్లి మాజీ సర్పంచ్ రమేష్ సంఖపూర్ మాజీ సర్పంచ్ సుజాత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు షరీఫ్ అంజయ్య, మల్లయ్య, పర్శరాములు , సొసైటీ చైర్మన్ రామచంద్రం, ఉపసర్పంచ్ రేణుక పోచయ్య, జప్తి శివనూర్ పార్టి ప్రెసిడెంట్ యాదగిరి, నాయకులు నరహరి,ఎల్లం,అంజయ్య శ్యామ్ రాజ్, నాయూమ్ షాకీర్, మహేందర్, గంగయ్య, సంతోష్, సిద్దగిరి, నాగరాజు, రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతం అయిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి

**కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్.**



ఖమ్మం :ఫిబ్రవరి 25,(నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం : సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వారోస్సవాలు విజయవంతం చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్ ప్రధానకార్యదర్శి బి లచ్చునాయక్ , కోశాధికారి దారావత్ రాములు నాయక్ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు . మారుమూల గోర్ బంజారా తండలా నుండి హైదరాబాద్ లోని రవీంద్ర భారతి మరియు ఢిల్లీ లోని రాంలీల మైదానం వరకు సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఒక జ్ఞాన యజ్ఞం లాగ యావత్తు బంజారా జాతి ఐక్యం గా జరుపుకోవడం మన జాతి ఓనత్యం అన్నారు . రాబోవు రోజులలో జాతికి శుభ సూచకం అని తెలిపారు . ఈ సందర్బంగా సంఘం నిర్వహించిన కార్యక్రమాల వివరాలు వెల్లడించారు . బంజారా భవన్ ఖమ్మం ,రఘునాథపాలెం జింకల తండా స్టేజి వద్ద పాలేరు నియోజకవర్గం కూసుమంచి పాండురంగాపురం దేవాలయం దగ్గర ఖమ్మం సాయి గణేష్ నగర్ పెద్ద తండా ఖమ్మం రూరల్ యూపీహెచ్ కాలనీ సేవాలాల్ దేవాలయం ఖమ్మం సూర్యతండా ఏన్కూర్ ఖమ్మం ఏ ఎహె ఎస్ మూలపోచారం ఏన్కూర్ ఖమ్మం ఆరెకోడు తండా ఖమ్మం రూరల్ ఖమ్మం లలో జరిగిన ఉత్సవాలలో తెలంగాణ గోర్ బంజారా ఫెడరేషన్ రాష్ట్ర జిల్లా కమిటీ లు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు అని తెలిపారు . అదేవిదంగా దేశ వ్యాప్తంగా 15కోట్ల మంది గోర్ బంజారాలు ఉత్సాహంగా ఈ జయంతి ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేశారన్నారు .

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఇళ్ళ స్థలాల సాధన కోసం దశలవారిగా ఆందోళనలు

### మూడు జర్నలిస్ట్ యూనియన్ల నిర్ణయం



ఖమ్మం :ఫిబ్రవరి 25,(నగర నిజం ప్రతినిధి):ఖమ్మం నియోజకవర్గంలోని ఇళ్ల స్థలాల సాధన కోసం దశలవారిగా పోరాటమే ఏకైక మార్గమని జర్నలిస్టు యూనియన్లు నిర్ణయించాయి.రాష్ట్రప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు యూనియన్ల స్టిరింగ్ కమిటి సమావేశం మంగళవారం ఖమ్మం నగరంలోని టిఎన్ జివో భవనంలో జరిగింది.ఖమ్మం నియోజకవర్గంలోని జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాల కోసం గత ప్రభుత్వం భూమి కేటాయించినప్పటికి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటికి భూమిని కేటాయించే విషయంలో ప్రసుత్త ప్రభుత్వం తాత్సారం చేస్తున్నందుకు నిరసనగా ఉద్యమమే శరణ్యమని మూడు యూనియన్లు భావించాయి.గత ప్రభుత్వంలో మంత్రివర్గ సమావేశం తీర్మాణం చేసి జివోలు జారీ చేసినప్పటికి ప్రస్తుత ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని సమావేశం అభిప్రాయపడింది.హైద్రాబాద్ లోని జవహర లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌజింగ్ సోసైటి కి సంబంధించిన విషయంలో సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును ఖమ్మం సోసైటికి అన్వయించి ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని ఈ సమావేశం అభిప్రాయపడింది.జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని స్థంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సోసైటికి కేటాయించేందుకు ప్రభుత్వం పై వత్తిడి తెచ్చేందుకు ఉద్యమబాట పట్టాలని నిర్ణయించాయి.అందులోభాగంగా మార్చి మొదటి వారంలో మూడు యూనియన్లు,స్థంబాద్రి హౌజింగ్ సోసైటి ఆధ్వర్యంలో విస్త్రత స్ధాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆ తరువాత దశలవారి ఆందోళనకు వెళ్ళాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది.ఈ విషయాన్ని జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల ద్రష్టికి తీసుకేళ్ళిన తరువాత ఆందోళన బాట పట్టాలని మూడు యూనియన్లు ఏకగ్రీవంగా తీర్మాణించాయి.జర్నలిస్టుల కు ఇళ్ళ స్థలాలే సాధనే ఏకైక ఏజెండాగా పోరుబాట పట్టుతామన్నారు.టియుడబ్ల్యుజె ఐజెయు ఎలక్ట్రాకిన్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె (ఐజెయు)ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,టిజెఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, స్థంభాద్రి హౌజింగ్ సోసైటి అధ్యక్షులు కనకం సైదులు, కోశాధికారి వై సాంబశివరావు, టిజెఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా నాయకులు శేట్టి రజనీకాంత్ ,టిడబ్ల్యుజెఎఫ్ నుంచి రాము పాల్గొన్నారు.

# బిజెపి ఎమ్మెల్సీ ఏజెంట్‌లతో సమావేశం



(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) ఫిబ్రవరి 25. మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ గారి ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో పట్టా బద్రుల మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏజెంట్లతో మరియు మండల అధ్యక్షులతో వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎన్నికల ఇన్చార్జ్ మురళీ గౌడ్ తో పాటు జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,ఎన్నికల ఇన్చార్జిలైన వీణ సులోచన, జిల్లా ప్రధాన కార్యదర్శులు యంఎల్ఎన్ రెడ్డి, శ్రీనివాస్,రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్, రాజేందర్, మరియు మండల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

# రైతుల త్యాగాల ఫలితమే పారిశ్రామిక పార్క్ ఏర్పాటు

### కోడంగల్ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములవుతున్న రైతులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 నగర నిజం : వికారాబాద్ జిల్లా కొడంగల్ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాముల వుతున్న రైతులు అభినందనీయులని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లో కొడంగల్ నియోజక వర్గంలో ఏర్పాటు చేసే బహులార్ధసాధక పారిశ్రామిక పార్క్ కు దుద్యాల మండలం, లగచర్ల గ్రామ సర్వే నెంబర్ 102 లోని 22 మంది రైతులకు సంబంధించిన 31.35 ఎకరాల భూమికి 6 కోట్ల 38 లక్షల నష్ట పరిహార చెక్కులను జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ మీ త్యాగాల ఫలితంగా కొడంగల్ ప్రాంతంలో పారిశ్రామిక పార్క్ ఏర్పాటు సన్నద్ధం అవుతుందన్నారు. రైతుల సహకారం వల్ల పరిశ్రమలు రావడంతో కొడంగల్ ప్రాంత అభివృద్ధితోపాటు యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని కలెక్టర్ తెలిపారు. భూములు ఇచ్చేందుకు సమ్మతించిన రైతులకు ఒకే దఫాలో చెక్కుల రూపంలో నష్టపరిహారాన్ని అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నష్ట పరిహారం ద్వారా వచ్చిన డబ్బులను కుటుంబాల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడే విధంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, టిజిఐఐసి జోనల్ మేనేజర్ ఓవిటీ శారద, అసిస్టెంట్ జోన్ మేనేజర్ అజీమా సుల్తానా, దుద్యాల తాసిల్దార్ కిషన్, రైతులు పాల్గొన్నారు.

# ఆసుపత్రులలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండాలి

### జిల్లాలో అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష
### జిల్లాలో పర్యటించిన రాష్ట్రవైద్య ఆరోగ్య అదనపు సంచాలకులు డాక్టర్ పుష్ప



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 నగర నిజం :తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య అదనపు సంచాలకులు డాక్టర్ పుష్ప వారి బృందం నేడు వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయాన్ని సందర్శించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై .వెంకటరమణ, ప్రోగ్రాం అధికారులు , డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓలు మరియు డిప్యూటీ డెమో తో సమావేశం నిర్వహించి జిల్లాలో అమలవుతున్న వివిధ వైద్య ఆరోగ్య కార్యక్రమాల అమలు గురించి సమీక్ష నిర్వహించడం జరిగినది. అనంతరం జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం రిజిస్టర్ కాబడిన ప్రవేట్ ఆసుపత్రుల గురించి సమీక్షించి వికారాబాద్ పట్టణంలోని ఇషా హాస్పిటల్, అనంత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు మెడిక్యూర్ ఆసుపత్రులలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నిబంధనల ప్రకారం ఆసుపత్రులలో పేషెంట్లకు మరియు వారి అటెండెంట్ లకు ఉండాల్సిన కనీస సౌకర్యాలు, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ విధానము, ఫైర్ సేఫ్టీ విధానము, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న డాక్టర్ల వివరాలు, ఆసుపత్రులలో అందించే సేవలు వివరాలు, ఆసుపత్రిలో వివిధ సేవలకు వసూలు చేసే రుసుము వివరాలు, ఆసుపత్రులలో అందుబాటులో ఉన్న పడకలు, అత్యవసర సేవలకు అందుబాటులో ఉన్న పడకలు, ఆక్సిజన్ సౌకర్యం ఉన్న పడకలు, అందుబాటులోని ల్యాబ్ సౌకర్యము, బ్లడ్ బ్యాంకు, అత్యవసర సమయంలో అంబులెన్స్ సౌకర్యము, ఆసుపత్రులలో శిక్షణ పొందిన మరియు నైపుణ్యం కలిగిన సిబ్బంది వంటి వివిధ అంశాల గురించి క్షుణ్ణంగా తనిఖీ చేసి ఆసుపత్రి యజమాన్యాలకు తగు సూచనలు చేయడం జరిగినది. ఈ తనిఖీలలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జీవరాజ్, డిప్యూటీ డెమో శ్రీనివాసులు, రాష్ట్రస్థాయిలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం అమలును పర్యవేక్షించే సిబ్బంది సునీల్ రాజ్, అనిల్, నిరంజన్ రావు, వెంకట్ రామ్ రెడ్డి మరియు రమావాని పాల్గొన్నారు.

# శివాజీని తీర్చి దిద్దిన జిజియా బాయ్ లాగా ప్రతి తల్లి ఉండాలి

## లక్ష్మీ కాంత్ రెడ్డి




చౌటుప్పల్ ఫిబ్రవరి 25 (నగర నిజం) :చౌటుప్పల్ స్థానిక గ్రీన్ గ్రోవ్ పాఠశాల దశమ వార్షికాలు పూర్తిచేసుకుని 11వ సంవత్సరంలోకి అడిగిడుతున్న వేళ 24 ఫిబ్రవరి 2025 సోమవారం రోజున ఎస్ఎం రెడ్డి గార్డెన్స్ చౌటుప్పల యందు గ్రాండ్ గా కల్చరల్ ఫెస్ట్ నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్ష్మీకాంత్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ ధర్మ జాగరణ షా సంయోజక్, మండల విద్యాధికారి గురువా రావు, ప్రముఖ సినీ సీరియల్ కళాకారిని రాగిణి , ప్రముఖ సినీ ఆర్టిస్ట్ వేణు శ్రవణ్ , అనిల్ రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ సలహాదారు బండి అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ కాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యా విధానం ఏ విధంగా ఉందో తెలియజేస్తూ, విద్యార్థులకు కేవలం మార్కులతో కూడిన భట్టి చదువు అవసరం లేదని విలువలతో కూడినటువంటి విద్యను అందించాల్సిన అవసరం ఎంతగానో ఉందని తెలియజేశారు.ప్రాశ్చాత్య సంస్కృతులు భారత సంస్కృతి పై దాడి చేస్తున్నాయని వాటి నుండి తమ పిల్లలను కాపాడుకుంటూ తల్లిదండ్రులు మెల గాలని విద్యార్థుల ఎదుగుదలలో తల్లి పాత్ర ప్రముఖమైనదని తెలియజేశారు. శివాజీని తీర్చిదిద్దిన తల్లి జిజియా బాయ్ లాగా ప్రతి తల్లి ఉండాలని ఆశించారు. వారు ఉపన్యసించిన సత్వర్తన రీతులు కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులను విద్యార్థులను ఎంతో ఆకట్టుకున్నది సినీనటి రాగిణి మాట్లాడుతూ పాఠశాల వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అమోఘంగా ఉన్నాయని తెలిపారు .అదేవిధంగా శ్రీమతి రాగిణి ప్రదర్శించిన కూచిపూడి నృత్యం వీక్షకులను పరవశులను చేసింది. ఎంఈఓ గురువారెడ్డి మాట్లాడుతూ రాబోయే పరీక్షలకు సిద్ధంగా ఉండాలని ఒత్తిడి లేని విద్యతోనే విజయాలు సాధ్యమని తెలియజేశారు. వ్యాఖ్యాత ఆర్టిస్ట్ వేణు శ్రవణ్ అందరినీ అలరించే విధంగా తన మాటలతో ఆకట్టుకుంటూ కార్యక్రమాన్ని విజయతీరాలకు చేర్చారు. బండి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ యొక్క లక్ష్యం లాభాపేక్ష కాదని విద్యార్థులకు ఉన్నతమైనటువంటి చక్కని విద్యను అందించాలన్నదే అని తెలియజేశారు. గ్రీన్ గ్రోవ్ పాఠశాలల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చక్కనైన వేషధారణతో చిన్నారుల అద్భుతమైన నృత్యాలతో ప్రాంగణమంతా కనుల పండుగగా మైమరిపించే విధంగా మారిపోయింది. గ్రీన్ గ్రోవ్ పాఠశాలల డైరెక్టర్ ఎస్ లక్ష్మీ కల్చరల్ ఫెస్ట్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయుటలో సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# విద్యార్థులంతా క్రమ శిక్షణతో మెలగాలి బండారు మయూరి రెడ్డి



చౌటుప్పల్ ఫిబ్రవరి 25 (నగర నిజం) : చౌటుప్పల్ స్థానిక శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాలలో మ్యూజికల్ ఎక్సపీ గెట్ టూ గెథెర్ విద్యార్థిని విద్యార్థులు జయశ్రీ గార్డెన్ లో నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా విద్యా సంస్థల చైర్మన్ బండారు మయూరి రెడ్డి , కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి , ప్రిన్సిపాల్ చెన్నగాని ఆంజనేయులు లను అధ్యాపకులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ మ్యూజికల్ ఎక్సపీ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులందరు కలిసి చైర్మెన్, కరెస్పాండంట్, ప్రిన్సిపాల్, అధ్యాపకులందరిని వేదిక మీదికి స్వాగతం పలికారు. ఈ వేడుకను ఉద్దేశించి చైర్మన్, బండారు మయూరి రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులంతా క్రమశిక్షణ తో మెలగాలని, చదువుల్లో బాగా రాణించాలని, ఉన్నతమైన చదువులు అభ్యసించాలని, ఆటల్లో, పాటల్లో ముందు ఉండాలని, తల్లితండ్రులకు, గురువులకు పేరు తేవాలని, చెడు మార్గల్లో యువత వెళ్ళరాదని, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని, భావి తరాలకు అందించాలని తెలియజేసారు. తదనంతరం విద్యార్థులందరు నృత్యాలతో, పాటలతో, ఉపన్యాసాలతో, ఆటలతో, క్యాట్ వాక్ లతో అలరించారు. తర్వాత విద్యార్థులంతా కలిసి నృత్యం చేసారు. తర్వాత కబడ్డీ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు చైర్మన్ బండారు మయూరి రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ మ్యూజికల్ ఎక్సపీ వేడుక కార్యక్రమం లో శ్రీ గాయత్రి విద్యాసంస్థల చైర్మెన్ బండారు మయూర్ రెడ్డి, కరెస్పాండంట్ భీమిడి సుభాష్ రెడ్డి, డిగ్రీ ప్రిన్సిపాల్ చెన్నగాని ఆంజనేయులు, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ దయాకర్, స్కూల్ ప్రిన్సిపాల్ కోడెల ఆంజనేయులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ శివగంగ దేవాలయం సున్నితమైన ప్రాంతం

### పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించాలి
### మహేశ్వరం జోన్ డిప్యూటీ కమిషనర్, సునీత రెడ్డి





మహేశ్వరం ఫిబ్రవరి 25 (నగరనిజం) శ్రీ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జరిగే ప్రాంతం సున్నితమైన ప్రాంతం కాబట్టి పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించాలని మహేశ్వరం జోన్ డిప్యూటీ కమిషనర్ సునీత రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ శివగంగా రాజరాజేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆమె పోలీసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ప్రజలు తండోపతండాలుగా తరలి వస్తారన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. బ్రహ్మోత్సవాల్లో ఎక్కడైనా పసిపిల్లలు తప్పిపోతే తక్షణమే పోలీస్ కంట్రోల్ రూమ్ లో అప్పజెప్పాలని పోలీసులకు సూచించారు . ట్రాఫిక్ పోలీసులను సమన్వయం చేసుకొని విధులు సక్రమంగా నిర్వహించాలని ఆమె పోలీసులకు తెలిపారు. శ్రీ శివగంగ దేవాలయం పక్కనే దర్గా ఉండటం వల్ల చిన్న చిన్న గొడవలు జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి. చిన్న అల్లర్లే పెద్ద మొత్తంలో అల్లర్లకు దారి తీసే అవకాశం ఉంటుంది కాబట్టి పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఎలాంటి అల్లర్లు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఎసిపి లక్ష్మి కాంత్ రెడ్డి, ఫార్మాసిటీ సీఐ కృష్ణంరాజు, పహాడీ షరీఫ్ సీఐ గురువారెడ్డి, ఎస్ ఐ లు, మధుసూదన్ వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యువకుడికి జైలు శిక్ష

### బాధిత కుటుంబానికి మూడు లక్షల పరిహారం
### వివరాలు వెల్లడించిన కందుకూరు సిఐ కె సీతారాం

మహేశ్వరం ఫిబ్రవరి 25 (నగరనిజం)లైంగిక దాడిలో ఓ యువకుడికి జైలు శిక్ష విధించిన సంఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది కందుకూరు సిఐ, కె సీతారాం తెలిపిన వివరాల ప్రకారం. కందుకూరు మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన యువకుడు అదే గ్రామానికి చెందిన ఓ యువతితో లైంగిక సంబంధం ఏర్పరచుకున్నాడని పోలీసులు తెలిపారు పలుమార్లు ఆ అమ్మాయిపై లైంగిక దాడికి పాల్పడి వివాహానికి తిరస్కరించడంతో అమ్మాయి తరపు బంధువులు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారని తెలిపారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారణ జరిపిన అనంతరం పోలీసులు కోర్టు లో హాజరు పరుచగా కోర్టు న్యాయమూర్తి నిందితుడికి ఇరవై సంవత్సరాల జైలు శిక్షతో పాటు ఐదువందల రూపాయల జరిమానా, బాధిత కుటుంబానికి నష్టపరిహారంగా మూడు లక్షల రూపాయలను అందించామని పోలీసులు తెలిపారు.

నగరనిజం

26 బుధవారం,ఫిబ్రవరి,2025

# ఎద కుటుంభయం వివాహానికి వెస్సో ట్రస్ట్ ఆర్థిక సహాయం

నల్గొండ ఫిబ్రవరి 25 (నగరనిజం న్యూస్ )నల్గొండ జిల్లా, వేములపల్లి గ్రామానికి చెందిన జిల్లేపల్లి కొండాచారి తమ జీవనోపాధికై రోజువారి వేతనానికి కార్పెంటర్ గా పని చేస్తుంటారు. తన భార్య, ఇద్దరు కుమార్తెలతో కలిసి ఓ చిన్న రేకుల ఇంట్లో నివసిస్తున్నారు. గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతూ కుటుంబాన్ని పోషించుకోవడంలో కొండాచారి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వీరి పెద్ద కుమార్తె శిరీష, బి.టెక్ చదువుతున్న ప్రతిభా వంతురాలు. ఆమె వివాహం ఈ నెల ఫిబ్రవరి 15వ తారీకున ఉచితంగా లభించిన స్థానిక మినీ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. తన కొద్ది పాటి సంపాదనతో, పెళ్లి నిర్వహణకు అవసరమైన ఖర్చులను భరించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న కొండాచారి వెస్సో ట్రస్ట్ సహాయాన్ని కోరగా, వెస్సో గౌరవ దాతల సహకారం తో అతనికి రూ. 45,300/-ల ఆర్థిక సహాయాన్ని అందజేసింది. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ వధువు శిరీష వివాహానికి తమ మద్దతు నిచ్చిన గౌరవ దాతలకు పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# బేడ బుడగ జంగాలకి ఎమ్మెల్సీ -కేటాయించాలి-

### తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి రాష్ట్ర చైర్మన్ క్రాంతికర్ పోకల కిరణ్ మాదిగ



హైదరాబాద్ ఫిబ్రవరి 25 (నగరనిజం న్యూస్ ) బేడ బుడగ జంగాలకి ఎమ్మెల్సీ కేటాయించాలని తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి రాష్ట్ర చైర్మన్ క్రాంతికర్ పోకల కిరణ్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం బర్కాత పురా సామాజిక భవన్లో ఏర్పాటుచేసిన తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.బెడ బుడగజంగం కులానికి ఒక %మీాజ%, మాదిగ కులానికి సంబంధించిన ఉద్యమకారులకు ఒక %మీాజ% కేటాయిస్తూ ముఖ్యమంత్రి గారు వెంటనే నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే త్వరలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే కోటా ద్వారా 5 ఎమ్మెల్సీ స్థానాల భర్తీ చేయనున్నందున అన్ని రంగాల్లో అత్యంత వెనుకబడినటువంటి బెడ (బుడగ) జంగం కులానికి ఒక ఎమ్మెల్సీ స్థానం ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ విధంగా పైవర్గాలకి సముచిత స్థానం కల్పించడం వల్ల రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలని అధికార కాంగ్రెస్ గెలుచుకునే అవకాశాలు మెండుగా ఉంటాయని వారు తెలిపారు. ఎందుకనగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు బేడ బుడగ జంగం కులానికి చట్టసభల్లో ప్రాతినిధ్యం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా ఎస్సీ వర్గాల్లో మాల, మాదిగల తర్వాత అత్యధిక జనాభా కలిగిన కులం. అయినప్పటికీ, ఇప్పటికీ రాజకీయంగా ఎలాంటి అవకాశాలు రాలేదని పేర్కొన్నారు. సామాజిక, ఆర్థికంగా వెనుకబడిన ఈ వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా సమాజంలో సమతుల్యత తీసుకురాగలం కావున మాదిగ కులానికి ఒక ఎమ్మెల్సీ స్థానం - ఎస్సీల్లో అత్యధిక జనాభా కలిగిన వర్గం మాదిగలు అయినప్పటికీ, వారికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం ఇప్పటి వరకు లభించలేదు.కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ నిర్ణయం తీసుకోవడం వల్ల సామాజిక సమతుల్యతతోబాటు ఆ వర్గాలకి అండగా నిలబడిన వారు అవుతారని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మోచి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ ప్రేమ్ రాజ్ మహా కూటమి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కొండ రాజు మాదిగ సికింద్రాబాద్ అధ్యక్షులు జనార్ధన్ హైదరాబాద్ అధ్యక్షులు మహేష్ కుమార్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధ నగర్ లో కన్నుల పండుగగా కమనీయంగా శివపార్వతుల కళ్యాణం





హైదరాబాద్ ఫిబ్రవరి 25 (నగరనిజం న్యూస్ ) మహాశివరాత్రి పర్వదిన పురస్కరిఉంచుకొని సికింద్రాబాద్ బౌద్ధ నగర్ లో ని అంబర్ నగర్ లో మార్కండేయ దేవాలయం లో శివపార్వతుల కళ్యాణం కమనీయంగా కన్నుల పండుగగా జరిగినది. ఈ వేడుకలో ఎదుగనిలతా, దేవేందర్ మరియు శ్రీ ఆట్ రాంచందర్ ఫ్యామిలీ పాల్గొని కళ్యాణం నిర్వహించారు. కళ్యాణం కు ముందు గా సర్వదేవతల పూజా, రుద్ర హెూమం లో మృత్యుంజయ మంత్రాన్ని జపించడం జరిగింది. చివరగా పూర్ణాహుతి నిర్వహించారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ ప్రాంత పద్మశాలి మహిళా అధ్యక్షురాలు గుంటక రూప సదాశివ్ ,స్వర్గం బాబు, వర ప్రసాద్, ఫ్రేం, బొమ్మ నరేంద్ర, జనరల్ సెక్రటరీ చిన్నకోట్ల సప్నా రాజ్ , గ్రేటర్ హైదరాబాద్ మహిళా విభాగం సెక్రటరీ బల్ల గీత, అలువేలు,శశికళ,పూల మారుతి,గోశిక శేఖర్, కల్లెపల్లి రాజు ,ఆనంద్ పాల్గొన్నారు చివరగా అన్నదాన కారుఅక్రమం నిర్వహించారు. మాట్లాడుతూ 11వ సంవత్సరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా ఇన్చార్జి బొమ్మ నరేంద్ర మాట్లాడుతూ11వ సంవత్సరాలుగా అంబర్ నగర్ లో మార్కండేయ దేవాలయం లో శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక కార్యకలాపాల్లో పాల్గొనాలని,నిత్యం శివుడిని పూజిస్తే, సకల దోషాలు తొలగి, శుభం జరుగుతుందన్నారు. హాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణం లో పాల్గొన్న ప్రతి వారికి రక్షణ ఉంటుందన్నారు.

# ప్రారంభమైన శివగంగా మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

### బహ్మోత్సవాలకు భారీ ఎత్తున తరలి వస్తున్నా భక్తులు
### జాతరలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన మహేశ్వరం సిఐ,





మహేశ్వరం ఫిబ్రవరి 25 (నగరనిజం) ఎంతో ఘన చరిత్ర కలిగిన శ్రీ శివగంగ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు గణపతి పూజ పుణ్య వచనం ధ్వజారోహణ పూజా కార్యక్రమాలతో మంగళవారం నుండి ఎంతో ఘనంగా ప్రారంభమయ్యాయని ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు రోజులపాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులు వివిధ జిల్లాల నుండి భారీ ఎత్తున తరలిరావడంతో మహేశ్వరం సిఐ హెచ్ వెంకటేశ్వర్లు భారీ భద్రత ఏర్పాట్లు కల్పించినట్లు వారు తెలిపారు. జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ శివగంగ రాజరాజేశ్వర స్వామి ఆలయం హైదరాబాద్ సమీపానికి కేవలం ఇరవైఐదు కిలోమీటర్ల దూరంలోనే ఎంతో అభివృద్ధి చెందిందని వారు తెలిపారు. శ్రీ శివగంగా దేవాలయంలో ఉన్న శివలింగాన్ని దర్శించుకుంటే భక్తుల కోరికలు ఇట్టే నెరవేరుతాయనే నమ్మకం కలుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్ణచంద్రారెడ్డి మునగపాటి నవీన్ స్వర్ణగంటి ఆనందం, కాకి కుమార్ పోతర్ల సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ నిజస్వరూపం తెలవడానికి 9 సంవత్సరాలు పడితే...

### రేవంత్ రెడ్డి నిజస్వరూపం తెలపడానికి 9 నెలలే పట్టింది
### ఈ రెండు పార్టీలు మాకు వద్దు బీజేపీ కావాలని ప్రజలు కోరుకుంటున్నారు
### మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్



మంచిర్యాల ఫిబ్రవరి ( నగరనిజం న్యూస్ ) భారతీ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా..గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా అంజిరెడ్డి, టీచర్ ఎమ్మెల్సీలుగా మల్కా కొమరయ్య, పులి సరోత్తం రెడ్డి లను గెలిపించాలని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం మంచిర్యాల బిజెపి పార్టీ కార్యాలయంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా అంజిరెడ్డి తో కలిసి మాట్లాడారు. నిరుద్యోగులు గ్రాడ్యుయేట్లు టీచర్లు లెక్చరర్లు మీరంతా మేధావులు.అన్ని విషయాలపట్ల అవగాహన న్నవారు.అన్ని పార్టీల చరిత్రను కళ్లారా చూసినవారు.ఇప్పుడు మీ వైపు తెలంగాణ సమాజమంతా చూస్తుంది. తెలంగాణ సమాజం పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని గెలిపించి ఒక సంకేతాన్ని ఇచ్చింది. దిక్సూచిగా నిలిచింది. ఆ ప్రజల అభిప్రాయం మేరకు మీరు కూడా బీజేపీకి ఓటు వేయాలని కోరారు. తొమ్మిది న్నర సంవత్సరాలు టిఆర్ఎస్ చూసాము..ఎన్నో సంవత్సరాలు చూసినా మరోసారి అవకాశం ఇద్దామని కాంగ్రెస్ కి ఓటు వేసాము.కేసిఆర్ నిజస్వరూపం తెలవడానికి 9 సంవత్సరాలు పడితే రేవంత్ రెడ్డి నిజస్వరూపం తెలపడానికి 9 నెలలే పట్టింది.ఈ రెండు పార్టీలు మాకు వద్దు బీజేపీ కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.ఇప్పుడు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజల నిర్ణయాన్ని.. ప్రజల ఆలోచనను బలపరిచే విధంగా మీ తీర్పు ఉంటుందని భావిస్తున్నాము. 317 జీవో తీసుకొచ్చి కేసీఆర్ టీచర్లకు కంటిమీద కునుకు లేకుండా చేశారు.భార్య ఒక దగ్గర భర్త ఒక దగ్గర. పుట్టిన జిల్లా ఒకటి పని చేసే జిల్లా మరొకటి ఇలా కెసిఆర్ నరకం చూపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రభుత్వం రాగానే ఈ జీవో ని సరిచేస్తామని మీ ఇచ్చింది. ఆ పని చేయక టీచర్ల దగ్గరికి వెళ్లే ముఖం లేక డైరెక్ట్ గా అభ్యర్థిని పెట్టలేదు. టీచర్లు లెక్చరర్లు మీ సమస్యలు, 317 జీవో, సిపిఎస్ పెన్షన్ విధానం, రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్, ఐదు డిఏల పెండింగ్, మీకు ఇస్తా అన్న హెల్త్ కార్డులు, పదివేల స్కూల్లో హెడ్మాస్టర్ పోస్టులు, ఫీజు రియంబర్స్మెంట్ బాకీలు.. ఏ ఒక్కటి కూడా నెరవేర్చకుండా టీచర్లను కాంగ్రెస్ మరోసారి మోసం చేసిందన్నారు. .ఎవరు గెలిచినా మేము కాంగ్రెస్ కు పోతామని మాట్లాడుతున్నారు.అధికార పార్టీ వారు గెలిస్తే మీ కళ్ళల్లో మట్టి కొట్టి బానిస లెక్క ఉంటారు.రేపు మీ సమస్యల పట్ల కొట్లాడే పార్టీ భారతీయ జనతా పార్టీ ఒక్కటే.కెసిఆర్.. నాలుగు వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. ఉద్యోగాల కల్పన చేస్తానని చేయలేదు అందుకే ఆయనను ఓడగొట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రియాంక గాంధీ చేత నిరుద్యోగులకు పాలసీని ప్రకటించారు. అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు నాలుగు వేల భృతి ఇస్తామన్నారు. 2లక్షల కొత్త ఉద్యోగాలు నింపుతామన్నారు. 10 లక్షల రూపాయల వరకు ఇంట్రెస్ట్ ఫ్రీ రుణాలు ఇస్తామన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రైవేటు కంపెనీలలో ఐటీ కంపెనీలలో తెలంగాణ యువతకు 75% లోకల్ రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పారు.ఏ ఒక్కటైనా అమలు చేయలేదని విమర్శించారు. పాత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ లకు అపాయింట్మెంట్ లెటర్స్ ఇస్తున్నారు తప్ప కొత్త ఉద్యోగాలు ఇవ్వలేదు. ఇవన్నీ అర్థమయ్యే రేవంత్ రెడ్డి నిన్న వచ్చి వారు గెలిచే పరిస్థితి లేదు అని తేల్చిచెప్పారు. ఈ ఒక్క ఎమ్మెల్సీ గెలిస్తే ఏంటి ఓడితే ఏంటి.. గెలిచిన ఓడిన నా ప్రభుత్వానికి వచ్చే ప్రమాదం ఏం లేదని చెప్పి ఆయన మాట్లాడారు.ఆయనకు ఆశలు సన్నగిల్లాయి.అందువల్ల పట్టభద్రులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలో అధికారం ఉన్న పార్టీ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ సమస్య అర్థం చేసుకొని 140 కోట్లలో కోట్ల మంది యువతను దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయకపోతే దేశ నిర్మాణం చేయలేమని.. 11 ఆర్థిక వ్యవస్థ నుంచి 5వ ఆర్థిక వ్యవస్థకు ఎదిగిన దేశం 3వ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే యువతను భాగస్వాములు చేయాలని నాలుగు లక్షల కోట్ల రూపాయలు 2024 - 25 బడ్జెట్లో పెట్టారు.స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసారన్నారు. ఇక్కడ ఉన్న కంపెనీలలో ఉద్యోగుల కల్పన కోసం.. ప్రైవేటు కంపెనీలను పెట్టుకోవడానికి వడ్డీ లేని రుణాలు ఇచ్చి నిరుద్యోగ సమస్య రూపుమాపేందుకు బాటలు వేస్తున్నారు. ఈ ప్రభుత్వం ఎప్పుడు పతనమైనా.. వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీనే విజయం సాధిస్తుంది.మోడీ గారి అండదండలతో కేంద్ర ప్రభుత్వం ఆర్థిక పరిపుష్టితో గొప్పగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. బిఆర్ఎస్ ముగిసిన కథ.కాంగ్రెస్ పార్టీ విఫలమైంది. ఎక్కడికక్కడే కూడబల్కొని ప్రలోభాలను, సోషల్ మీడియా తప్పుడు ప్రచారాలను, డబ్బు ప్రవాహాన్ని అడ్డుకొని.. ధర్మాన్ని న్యాయాన్ని గెలిపించండని పిలుపునిచ్చారు. రేపటి మీ సమస్యల పరిష్కారం కోసం అండగా ఉండే భారతీయ జనతా పార్టీని గెలిపించాలని నేను చేతులు జోడించి వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాను.పార్లమెంట్లో మేమున్నాము అసెంబ్లీలో ఎమ్మెల్యేలు ఉన్నారు శాసన మండలిలో కూడా మీ పక్షాన కొట్లడడానికి గళమెత్తే అవకాశాన్ని ఇవ్వాలని ఈటెల రాజేందర్ విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించాలి

### తెలంగాణ బిసి జర్నలిస్ట్ ఫోరం విజ్ఞప్తి



హైదరాబాద్ ఫిబ్రవరి 25 (నగరనిజం న్యూస్ ) ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు బిసి జర్నలిస్ట్ లు ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ బిసి జర్నలిస్ట్ ఫోరం విజ్ఞప్తి చేసింది. మంగళవారం సామ్రాట్ కాంప్లెక్స్ ల జర్నలిస్ట్ ఫోరం సమావేశమైంది.ఈ సందర్బంగా రాష్ట్ర లో ఈ నెల 27 న జరిగా బోయే ఎమ్మెల్సీ ఎన్నికలపై సమావేశం చర్చించింది. రాష్ట్రంలో బీసీలను ఐక్య పరచజదానికి త్వరలో జర్నలిస్టు లు,కవులు, రచయితలు , కళాకారులతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని సమావేశం నిర్ణయించ్చింది. రాబోయే రోజుల్లో వెనుకబడిన కులాల ఓటు బ్యాంక్ తో రాజ్యాధి కారం సాదించడానికి ఎంతో ధవహదా పడుతుందని అభిప్రాయ పడ్డారు. ఈ సమావేశం కంటే ముందు జిల్లా మండల స్తాయే లో పోరం సబయత్వం చేపట్టాలబీ నిర్ణయం తీసుకున్నారు.ఈ ఎన్నికలతో బిసి ల శకం ప్రారంభమవుతుందని సమావేశం అభిప్రాయపడింది. రాష్ట్ర రాజకీయాలను రేపటి భవిష్యత్తులో బీసీల శాశించనున్నారని సమావేశం లో నేతలు అభిప్రాయపడ్డారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలంతా సంఘటితమై గెలిపిస్తేనే బికి లకు ఉనికి ని చాటగలుగుతామన్నారు. ఈ సమావేశములో సినీయర్ జర్నలిస్ట్ డాక్టర్ అసూరా, వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీనివాస్ గౌడ్ , ప్రసిడెంట్ నీలం వెంకన్న, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ యాదవ్, ఆర్గనైజయింగ్ కార్యదర్శి దొమ్మాట వెంకన్న, సంయుక్త కార్యదర్శి మహేశుని లక్ష్మయ్య నేత పాల్గొన్నారు.

# మార్చి 2 న వనపర్తిలో సీఎం పర్యటన

### బందోబస్తు పటిష్టంగా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



వనపర్తి జిల్లా నగర నిజం ఫిబ్రవరి 25 ప్రతినిధి (ఎర్రమన్ను బాలరాజు) వనపర్తి జిల్లాలో మార్చి 2 న ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తి జిల్లా కేంద్రంలోని పర్యటనందున పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడానికి విచ్చేస్తున్న ,ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్ద వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు చేస్తున్న సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న ఎలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించి చుట్టూ బారికేట్స్ ఏర్పాటు చేయాలని మరియు పబ్లిక్ మీటింగ్ సంబంధించిన స్థలాలను పరిశీలించి పబ్లిక్ మీటింగ్ వద్ద భద్రతా ఏర్పాట్లను, కొత్తకోట రోడ్డు పెబ్బేర్ రోడ్డు పానగల్ రోడ్ గోపాల్పేట్ రోడ్ పార్కింగ్ స్థలాలను పరిశీలించి పబ్లిక్ మీటింగ్ వచ్చే ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని పోలీసు అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మైదానంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమం సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి పోలీసు అధికారులకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని భద్రత పరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ, వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ, కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ' విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి '

**సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భూపాల్ రాజు**

**ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం**



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25 ( నగరనిజం) : విద్యార్థులు సక్సెస్ సాధనకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భూపాల్ రాజు అన్నారు. సమయాన్ని వృధాగా చేయకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వైఎల్ఆర్ ఫంక్షన్ హాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ భూపాల్ రాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు... విద్యార్థులు పరస్పర స్నేహభావం కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు చక్కటి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సమయాన్ని వృథాగా చేయకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చక్కగా చదువుకుని కళాశాలకు, గ్రామానికి, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు, ప్రఖ్యాతలు తేవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ప్రణాలిక బద్దంగా చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతారని అన్నారు. మొబైల్ ఫోన్లకు, టీవీలకు దూరంగా ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో చూపురులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యయులైన వేళ



నాగర్ కర్నూల్ జిల్లా ఫిబ్రవరి 25 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) నాగర్ కర్నూల్ మండలంలోని మంతటి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయంపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారి బాలబాలికలు ఉపాధ్యాయులుగా తయారై విద్యార్థులకు భోధన చేసారు. ఈనాటి కార్యక్రమంలో కలెక్టర్ గా సీహెచ్ రమ్యశ్రీ, డీఈఓ గా గాయత్రి, ఎంఈఓ గా రేణుక, హెచ్.ఎం గా పావని ఒక్కరోజు భాద్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర గౌడ్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి, నల్ల పన్నుల వేగవంతంగా వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి అధికారులకు ఆదేశించారు



వనపర్తి జిల్లా: నగర నిజం ఫిబ్రవరి 25 ప్రతినిధి (ఎర్రమను బాలరాజు)వనపర్తి జిల్లాలో 5 మున్సిపాలిటీ పరిధిలో జంగిడిపురం ప్రాంతంలో పర్యటించిన కలెక్టర్, మున్సిపాలిటీ సిబ్బంది టాక్స్ వసూలు చేస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రాపర్టీ, నల్లా పన్నుల వసూళ్ల వేగం పెంచాలని, ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించడానికి వీల్లేదని సూచించారు. బ్లాక్ ల వారీగా పన్నువసుల కోసం నియమించిన సిబ్బందికి పకడ్బందీగా శిక్షణ ఇచ్చి వేగంగా పన్నులు వసూలు అయ్యేలా చూడాలని ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పన్నుల వసూళ్లపై పనిచేయాలన్నారు. బిల్ కలెక్టర్లు, సిబ్బంది ఉదయం 7 గంటలకు పురపాలక కార్యాలయంలో హాజరు వేసి క్షేత్రస్థాయిలో విధులకు హాజరై పన్నుల వసూలు మొదలు పెట్టాలన్నారు.క్షేత్రస్థాయిలో పన్ను వసూళ్ల కోసం వెళ్లే సిబ్బంది వద్ద తప్పనిసరిగా అత్యధిక బకాయిలు ఉన్న వారి జాబితా ఉండాలని సూచించారు. పేమెంట్స్ ఏ విధంగా తీసుకోవాలని విషయంపై వారికి అవగాహన కల్పించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. బకాయిలు ఉన్నవారికి నోటీసులు పంపించాలని పోస్ట్ ద్వారా, మరియు డోర్ టు డోర్ వెళ్లినప్పుడు కూడా నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బల్క్ మెసేజ్ ల ద్వారా కూడా బకాయిదారులకు పన్ను చెల్లింపు పై సందేశాలను పంపించాలని సూచించారు. అదేవిధంగా, అన్ని బ్లాక్లలో పన్నువసుళ్ళకై ప్రత్యేక క్యాంపులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందిని పనితీరును సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని చెప్పారు. ఇక పురపాలక పరిధిలో నల్లచెరువు ట్యాంక్ బండ్ సుందరీకరణ, అభివృద్ధి పనుల కోసం వేగంగా టెండర్లను పిలిచి గ్రౌండింగ్ స్టార్ట్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకి ఆదేశించారు.అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఇతర పురపాలక సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# భ్రమరాంబిక మల్లికార్జున ఆలయం వద్ద మంకాల శ్రీశైలం 2 లక్షల సొంత నిధులతో సిమెంట్ బెడ్ ఏర్పాటు

**ప్రారంభించిన నందిగామ సిఐ ప్రసాద్**





షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 25 నగర నిజం నందిగామ మండలం ఉమ్మడి చేగూరు గ్రామం పరిధిలో వెంకమ్మగూడ గ్రామ శివారులోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం ముందు చేగూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంకాల శ్రీశైలం రెండు లక్షల సొంత నిధులు సిమెంట్ బెడ్ ప్రారంభించిన నందిగామ సిఐ ప్రసాద్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నాటి చరిత్ర కలిగిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ ముందు భక్తులకు సౌకర్యవంతంగా ఉండేందుకు మంగళవారం ఆలయ గజ స్థంభం ముందు సిమెంటు బెడ్ వేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు అన్నారు. నందిగామ సిఐ ప్రసాద్ మంకల శ్రీశైలం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమానికి నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, నందిగామ ఎస్సైలు ,ఆలయ కమిటీ అధ్యక్షులు ధరూర్ సతీష్ పటేల్, ఆలయ అర్చకులు వీరేశం, మరియు గ్రామస్తులు రాజశేఖర్, శివ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆవుల శివ శంకర్, సాములయ్య, గుండాల వేణుగోపాల్, రెనట్ల నారాయణ గౌడ్, కోమటి శేఖర్ శెట్టి, వెంకమ్మగూడ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డే శ్రీనివాస్, మొగిలిగిద్ద మాధవ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# యాచారం సీఐగా బాధ్యతలు స్వీకరించిన నందీశ్వర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25 ( నగరనిజం) : యాచారం సీఐగా నందీశ్వర్ రెడ్డి మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరిగిన బదిలీలలో భాగంగా ఇక్కడ పనిచేసిన సీఐ నరసింహరావు సీసీఎస్ మల్కాజిగిరి బదిలీ అయ్యారు. సీసీఎస్ మల్కాజిగిరిలో పనిచేస్తున్న నందీశ్వర్ రెడ్డి యాచారం పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా యాచారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న నూతన సీఐ నందీశ్వర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. శాంతి,భద్రతలకు ఆటంకం కలిగించొద్దని, ప్రతి ఒక్కరూ శాంతి,భద్రతలకు సహకరించాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. గ్రామాలలో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. డ్రగ్స్,గంజాయిపై ఉక్కుపాధం మోపుతామని అన్నారు. బాధితులు ఏదైనా సమస్యలుంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీఐ నందీశ్వర్ రెడ్డికి ఎస్ఐలు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.ద

## రామేశ్వరం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంకి 80 వేల విలువగల గేటును దేవాలయం కోసం అందించిన దాత గేటును అందించిన నర్సప్పగూడ గ్రామానికి చెందిన కే.సురేందర్





షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 25 నగర నిజం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నరసప్పగూడ కు చెందిన కే సురేందర్ దేవాలయం ముందు గేటును విరాళంగా ప్రకటించి బిగించారు. మంగళవారం రామేశ్వరం దేవాలయం ముందు భాగంలో భద్రతకై కే.సురేందర్ నందిగామ మండలం నర్సప్ప గూడ గ్రామానికి చెందిన వ్యక్తి గేటుని విరాళంగా అందించారు. దేవాలయ కార్యనిర్వహణ అధికారి ఈవో సమక్షంలో సురేందర్ 80000 విలువగల గేటుని విరాళంగా అందించారు. ఈ సందర్భంగా దాత సురేందర్ మాట్లాడుతూ... ఎంతో మహత్యం గల పరమేశ్వరుడు ఆలయానికి గేటుని విరాళంగా అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. దేవాలయం అభివృద్ధికి ఇక ముందు కూడా ఏమైనా అవసరం ఉంటే నా వంతు సహాయం చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అరుణ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ సంపత్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టి.మోహన్ రెడ్డి, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లా రాజీవ్ ట్రోఫీ 17వ టోర్నమెంట్ గెలుపొందిన విజేతలు,



ఖమ్మం ఫిబ్రవరి 25,(నగర నిజం ప్రతినిధి): నేలకొండపల్లి క్రికెట్ టీం ని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ వెన్నపూసల సీతారాములు అభినందించడం జరిగినది ఇలాగే మీరు మండలం పేరు నిలబెట్టారని మండలం టీం విజేతగా నిలవడం నాకు చాలా గర్వంగా ఉందని సంబోధించి ఇంకా మున్ముందుకు వెళ్లాలి నా సహాయ సహకారాలు అందిస్తానని టీం ని అభినందించి సంతోషించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో నేలకొండపల్లి మండల క్రికెట్ టీం సభ్యులు అందరూ పాల్గొనడం జరిగినది.

# శంషాబాద్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్‌గా రాచమల్ల గణేష్

**గణేష్ ను నియమిస్తూ ఆదేశాలు జారీచేసిన ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెంటయ్య**

**గణేష్ ను అభినందించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్,**

**శంషాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్**







రాజేంద్రనగర్, ఫిబ్రవరి 25(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ గా రాచమల్ల గణేష్ నియమితులయ్యారు. ఈ మేరకు గణేష్ ను శంషాబాద్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఎస్ఎస్ఎల్ అధ్యక్షుడు పి.పెంటయ్య మంగళవారం నాడు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు తనను శంషాబాద్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమించినందుకు గాను ఆయన కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో పాటు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పెంటయ్య, పీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్ సహా స్థానిక ఎమ్మెల్యే కు గణేష్ కృతజ్ఞతలు చెప్పారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, దళిత నాయకుడు రాచమల్ల గణేష్ ను శంషాబాద్ మున్సిపల్ ఎస్సీ సెల్ చైర్మన్ (అధ్యక్షుడి) గా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు పి.పెంటయ్య మంగళవారం నాడు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు నియామకపు ఉత్తర్వులను గణేష్ కు అందజేశారు పీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్, శంషాబాద్ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పిల్లన గ్రోవిల సంజయ్ యాదవ్. ఈ నేపథ్యంలో తన పై ఎంతో నమ్మకముంచి శంషాబాద్ మున్సిపల్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ గా నియమించినందుకు గాను జిల్లా అధ్యక్షుడు పెంటయ్యతో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం,ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ నరేందర్, శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ తదితర నేతలకు గణేష్ కృతజ్ఞతలు చెప్పారు. తనకు అప్పగించిన బాధ్యతలతో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని రాచమల్ల గణేష్ ప్రకటించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం నిర్విరామంగా కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా తనను శంషాబాద్ మున్సిపల్ కు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ గా నియమించినందుకుగాను రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్ తో పాటు శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ కు గణేష్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## గణేష్ కు అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఎస్ఎస్ఎల్ అధ్యక్షుడిగా నియమితులైన రాచమల్ల గణేష్ కు మంగళవారం నాడు పలువురు కాంగ్రెస్ నేతలు అభినందనలు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్,జిల్లా కాంగ్రెస్ నేత ఎం పరమేష్, శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడుపిల్లన గ్రోవిల సంజయ్ యాదవ్ గణేష్ కు శాలువా కప్పి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నేత ఎం పరమేష్, మైనార్టీ సెల్ సీనియర్ నేత మహమ్మద్ అక్రమ ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నేత రమేష్ తదితర నేతలు పాల్గొన్నారు.

ఎండ్

నగరనిజం



# కేంద్ర బడ్జెట్ ను సవరించాల్సిందే..

**వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలో నెట్టేందుకు కుట్రలు**
**ఫ్యూచర్ సిటీ, ఫార్మాసిటీతో ప్రభుత్వం మోసం**
**ప్రభుత్వాలు తమ విధానాలను మార్చుకోవాలి**
**లేదంటే సకల ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరిక**
**వ్యకాసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు**
**తుర్కయంజాల్ లో కేంద్ర బడ్జెట్ - ప్రజలపై ప్రభావం సెమినార్**




ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25 ( నగరనిజం ) : కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు వ్యతిరేకమైనదని, దాన్ని వెంటనే సవరించాల్సిందేనని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు డిమాండ్ చేశారు. లేకుంటే సకల ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో ' కేంద్ర బడ్జెట్– ప్రజలపై ప్రభావం ' అనే అంశంపై రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ ఏబీఆర్ కన్వెన్షన్ హాల్లో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.రామచందర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎన్.రాజు, వ్యకాస జిల్లా అధ్యక్షులు పి. అంజయ్యల అధ్యక్షతన మంగళవారం సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. జంగారెడ్డి, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీఎస్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ రాములు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం నలిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా, ఎయిడ్స్ కంటే భయంకరమైన పేదరికం దేశంలో పెరుగుతోందని ఆందోళన వెలిబుచ్చారు. 20 కోట్ల మంది పేదరికంలో మగ్గుతున్నారని చెప్పారు. ఈ తరుణంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదల వ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టారని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ, 2 లక్షల ఉద్యోగులు ఇస్తామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు ఉద్యోగ కల్పనలో మీ ప్రభుత్వాల స్థానం ఎక్కడుందో పరిశీలించుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న బడ్జెట్లో పేదోడి తిండి గుంజి పెద్దోడికి కట్టబెడుతున్నారని మండిపడ్డారు. పేదల జీవనోపాధిని పెంచకుండా అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. తాగునీటి అవసరాల కోసం గత బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం రూ.74 వేల కోట్లు మాత్రమే కేటాయించి, కేవలం రూ.20 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని మండిపడ్డారు. మరోవైపు ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేంద్రం ఆహార భద్రత కోసం 27శాతం నిధులను కోత విధించిందన్నారు. ఇక పేదలకు పౌష్టికాహారం ఎలా అందుతుందని ప్రశ్నించారు. 30 కోట్ల మంది జనాభా భూమిపై శ్రమను చేస్తూ దేశ ఆర్థిక స్థితిని పెంచుతున్నారని గుర్తు చేశారు. వీరికి రెండున్నర లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాల్సి ఉంటే కేవలం రూ.80వేల కోట్లు బడ్జెట్ కేటాయించి కేంద్రం చేతులు దులుపుకుంటోందన్నారు. కేంద్రం ఆవాస్ యోజన పథకానికి కేవలం రూ.50 వేల కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. వచ్చే బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ దిశగా బడ్జెట్ కేటాయింపులు చేయాలని సూచించారు. రైతాంగానికి సబ్సిడీల కోత విధించడం సరికాదన్నారు. సమాజంలో సకల జనులకు సమానత్వంగా బడ్జెట్ కేటాయింపులు జరగాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అసమానతలు, పేదరికం లేని బడ్జెట్ కేటాయింపులు జరగడం లేదని విమర్శించారు. ప్రతి కార్మికుడికి రూ.26 వేల కనీస వేతనం అమలు చేయకుండా, విద్యా, వైద్యం, కుటుంబ పోషణ ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. అనంతరం రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జంగారెడ్డి, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్.రావు మాట్లాడుతూ... దేశంలో 500 మంది కుబేరుల వద్ద రూ 324 లక్షల కోట్ల ఆదాయం పోగై ఉందని విమర్శించారు. దేశంలో రాజకీయాలు కూడా వ్యాపారమయంగా మారాయన్నారు. విద్యా, వైద్యం సైతం వ్యాపార వర్గంల చేతుల్లోకి వెళ్లిపోయిందన్నారు. చివరకు భూమిని కూడా ప్రయివేట్ పరం చేసే యోచనలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉందని విమర్శించారు. దేశంలో వ్యవసాయరంగం నుండి రూ.70 లక్షల కోట్ల ఆదాయం సమకూరుతుందని గుర్తు చేశారు. ఈ తరుణంలో వ్యవసాయ రంగాన్ని కూడా సంక్షోభంలో నెట్టేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందన్నారు. అందులో భాగంగానే కేంద్ర తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలని గుర్తు చేశారు. ఆ చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలల పాటు రైతాంగం ఉద్యమించి విజయం సాధించారని చెప్పారు. ఈ పోరాటంలో సుమారు 700 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్లు కేంద్రం వెనక్కి తగ్గినట్టు చెబుతున్న మరో మార్గంలో ఆ చట్టాలను అమలు చేసేందుకే పూనుకుంటుందని విమర్శించారు. 2006లో వ్యవసాయ రంగాన్ని ఆదుకునేందుకు స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. దేశంలో 12 కోట్ల మంది రోజుకు రూ.182 ఆదాయంతోనే బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. 23 కోట్ల మంది కటిక దరిద్రంలో బతుకుతున్నారన్నారు. 20 కోట్ల మంది రేషన్ బియ్యం పైనే ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం దక్కడం లేదన్నారు. ప్రభుత్వాలు మారినా తమ విధానాలను మాత్రం మార్చుకోవడం లేదని మండిపడ్డారు. ఫ్యూచర్ సిటీ, ఫార్మాసిటీ పేరుతో రైతులను నిర్వాసితులను చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ రాజు, చంద్రమోహన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్, అధ్యక్షులు పి.అంజయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామచందర్, మధుసూదన్ రెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి కిషన్, డి.జగదీష్, జె రుద్రకుమార్, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ జి కవిత, నర్సిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పుష్పమ్మ, సిహెచ్ జంగయ్య, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఆర్ జంగయ్య, జిల్లా నాయకులు కే.జంగయ్య, శ్యాంసుందర్, తావునాయక్, బుగ్గరాములు, తులసిగారి నరసింహ, సి హెచ్ ఎల్లేష్, మండల సత్యనారాయణ, తదితరులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్ట్ రామకృష్ణ తల్లి లక్ష్మమ్మకు ఘనంగా నివాళులర్పించిన నేతలు

**ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్టు రామకృష్ణ తల్లి లక్ష్మమ్మ**
**దశదినకర్మ లో పాల్గొని లక్ష్మమ్మ చిత్రపటానికి జర్నలిస్టులు, నేతల నివాళి**



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 25(నగరనిజం ప్రతినిధి):రాజేంద్రనగర్ నియోజకవర్గం చెందిన జర్నలిస్ట్ పోతురాజు రామకృష్ణ తల్లి లక్ష్మమ్మ మృతి పట్ల వివిధ పార్టీలకు చెందిన పలువురు నేతల తో పాటు పలువురు జర్నలిస్టులు సంతాపం ప్రకటించారు. ఈ మేరకు లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని బుద్వేల్ ప్రాంతాలకు చెందిన జర్నలిస్ట్ పోతురాజు రామకృష్ణ తల్లి లక్ష్మమ్మ గత 16వ తేదీన అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ నేపథ్యంలో బుద్వేల్ లోని రామకృష్ణ నివాసంలో జరిగిన లక్ష్మమ్మ దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కోరని బాలరాజ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత వనం నరసింహ మాదిగ, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేతలు శంకర్రావు మాదిగ,బీఆర్ఎస్ మణికొండ అధ్యక్షుడు సీతారాం దూళిపాల, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నేతలు క్యాసారం శంకర్రావు మాదిగ, ప్రేమావతి పేట గ్రామ జై భీమ్ జైశ్రీరామ్ సంఘం నేతలు గోల్కొండ రాజ్ కుమార్, ఎడ్ల కాడి సూర్యం, ఎడ్ల కాడి అనిల్, అరుంధతి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోరని ప్రసాద్, కోరని వరప్రసాద్ (అడ్వకేట్), భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు జి.బాబురావు తదితర నేతలు లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ మేరకు జర్నలిస్టు రామకృష్ణ తో పాటు ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత పోతురాజు యాదయ్య కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## లక్ష్మమ్మకు జర్నలిస్టుల నివాళి

జర్నలిస్ట్ పోతురాజు రామకృష్ణ తల్లి లక్ష్మమ్మ మృతి పట్ల పలువురు జర్నలిస్టులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ జర్నలిస్టులు ఏ. భీమయ్య (ఆంధ్రజ్యోతి), మిద్దెల భుజంగరెడ్డి (ఈటీవీ), బాల మురళీకృష్ణ ( టీవీ9), కృష్ణ (సాక్షి టీవీ), సుజీవన్ రెడ్డి (ఐ న్యూస్), నరసింహ (ఏబీఎన్ న్యూస్), రవికుమార్ తో పాటు బుచ్చన్న, సతీష్, నరసింహ, గణేష్, రాజేష్, వెంకటేష్, విజయ్ తదితరులు సైతం లక్ష్మమ్మ మృతి పట్ల సంతాపం ప్రకటించారు. ఈ మేరకు లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. జర్నలిస్టు రామకృష్ణ తోపాటు ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత పోతురాజు యాదయ్య కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మమ్మ దశదినకర్మను పురస్కరించుకొని ఓం సాయి భజన మండలి బృందం ఎల్లమయ్య శ్యాం కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన గీతాలు అందరినీ కంటతడి పెట్టించాయి.

# ఆధ్యాత్మిక శోభతో ఘనంగా ఏడుపాయల వనదుర్గ అమ్మవారి మహా శివరాత్రి జాతర నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు.

**మహాశివరాత్రి ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర ఘనంగా జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి**
**గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు అసౌకర్యం కలవకుండా విస్తృత ఏర్పాట్లు**
**ఏడుపాయల వనదుర్గ అమ్మవారి మహాశివరాత్రి సందర్భంగా జాతర ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి , డీఎస్పీ**
**ప్రసన్న కుమార్ సంబంధిత జిల్లా అధికారులతో కలిసి ఏడుపాయల హరిత హెూటల్ నందు రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ బ్యూరో /నగర నిజం 25 ఫిబ్రవరి–2025. మహాశివరాత్రి జాతర ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర పరిసర ప్రాంతాలను వనదుర్గ అమ్మవారి పరిసర ప్రాంతాలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్షించారు.ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు 3 రోజుల పాటు ఏడుపాయల జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూలిఏడుపాయల అమ్మవారి క్షేత్రంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఏడుపాయల ఆలయంలో జరిగే పూజలలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలని, శాస్త్రపరంగా అమ్మవారి పూజలు ఘనంగా జరగాలని, భక్తులకు త్వరగా దర్శనం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని, జాతర నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ఏడుపాయల మహాశివరాత్రి జాతర సందర్భంగా ఎక్కువ బస్సు సర్వీసులు నడపాలని, జాతరకు ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తుల రద్దీ ఆధారంగా డిపో మేనేజర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని సూచించారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలక్కుండా ఎక్కడికక్కడ త్రాగునీటి సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరంలో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్ లో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి పేర్కొన్నారు. జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, భక్తుల కోసం ఎక్కడికక్కడ హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులు మెచ్చేలా ఏర్పాటు చేసినట్లు వివరించారు.

# మత్స్య శాఖ ఆధ్వర్యంలో 150మంది గజ ఈతగాళ్లు

2అగ్నిమాపక వాహనాలు, ఒక ద్విచక్ర వాహనం
ఒక హాస్పిటల్ తో పాటు 10వైద్య శిబిరాలు, 4 అంబులెన్స్ లు, 251మంది వైద్య సిబ్బంది
వివిధ ప్రాంతాల నుండి ఆర్టీసీ 400 బస్సులు, టేకుల గడ్డ బస్టాండ్ నుండి 10 ఉచిత మినీ బస్సులు
ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 9 సంచార బృందాలు, 2 చెక్ పోస్టులు,
144 త్రాగునీటి నల్లాల యూనిట్లు, 476 శౌచాలయాలు, 12 జల్లు స్నానాలు, 27 ట్యాంకర్లు సిద్ధం
చెత్త సేకరణ కోసం 598 మంది పారిశుధ్య కార్మికులు 8 ట్రాక్టర్లు, 5 ఆటోలు సిద్ధం చేశారు
పోలీసు బందోబస్తు...
జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ముగ్గురు డీఎస్పీలు, 20మంది సీఐలు, 61మంది ఎస్సైలు, 45మంది ఏఎస్సైలు, 96మంది హెడ్ కానిస్టేబుళ్ళు, 301మంది కానిస్టేబుళ్లు, 91మంది మహిళా కానిస్టేబుళ్లు, 252మంది హెూంగార్డులు, 14మంది మహిళా హెూంగార్డులు మొత్తం 883మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిపారు.

## జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు సుప్రీంకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న మార్చ్ నెల 8వ తేదీన (శనివారం) జాతీయ లోకదలాత్ లో రాజీ మార్గాన కేసులను పరిష్కరించుకొని సత్వర న్యాయం-సమన్యాయం పొందగలరు.



మెదక్ బ్యూరో/నగర నిజం సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టులలో అనగా సంగారెడ్డి ,జహీరాబాద్, జోగిపేట్ మరియు నారాయణఖేడ్లలో ఈ జాతీయ లోక అదాలత్ నిర్వహిస్తున్నామని, దీనిని అందరూ ప్రజలు ,కక్షిదారులు ఉపయోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి .జి .భవాని చంద్ర కోరనైనది.

# ప్రజలందరికీ ' మహాశివరాత్రి ' శుభాకాంక్షలు

**తాజా మాజీ కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25 ( నగరనిజం ) : మహా శివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని తుర్కయంజాల్ మున్సిపల్ మునగనూర్ తాజా మాజీ కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి మున్సిపల్ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... భక్తులు శివరాత్రి పండుగను అంగరంగ వైభవంగా ఘనంగా జరుపుకోవాలని కోరారు. ప్రజలు సుఖ,సంతోషాలతో జీవించేలా ఆశీర్వదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. శివ జాగరణలో పరమ శివుడిని భక్తి శ్రద్ధలతో కొలిచి, కోర్కెలు నెరవేర్చుకోవాలని అన్నారు. శివుని కృపతో ప్రజలందరికీ మంచి ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలను, సుఖశాంతులను అందించాలని, ఆ భోళాశంకరుని ఆశీర్వాదం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆ పరమశివుని ఆశీస్సులతో రైతులు, ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రతి ఇల్లు ఆనందంతో వెలుగులు చిమ్మాలని ఆకాంక్షించారు. భక్తులు భక్తి,శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకోవాలన్నారు. భక్తులు ఉదయం నుంచి ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ చేపట్టి శివునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసి ఆ పరమశివుని కృపకు పాత్రులు కావాలన్నారు. మహా శివరాత్రి పండుగను భక్తులంతా భక్తి,శ్రద్ధలతో జరుపుకోవాలని, ఆ పరమశివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# జిల్లా యెస్.పి పర్యవేక్షణలో ఏడుపాయల జాతర బందోబస్త్,

## భక్తులు జాగ్రత్తలు పాటించాలి: జిల్లా ఎస్.పి .డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.యెస్.





మెదక్ బ్యూరో/నగర నిజం ఏడుపాయల జాతర యొక్క పోలీసు బందోబస్తూ ఏర్పాటు జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.యెస్ పరిశీలించారు. జాతరలో కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీయస్ మాట్లాడుతూ. జాతర దృష్ట్యా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన పోలీసు రక్షణ బందోబస్తును ఏర్పాటు చేసినామని అన్నారు. జాతర ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినామని, జాతర మొత్తాన్ని సీసీటీవీ కెమెరాల పర్యవేక్షయణలో ఉంచాం అన్నారు. భక్తులు జాగ్రత్తలు పాటించాలి.జాతరకు వచ్చే భక్తులు సంతోషంగా గడపాలని అన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలి అని కోరినారు. అనుమానిత వస్తువులను తాకవద్దు అన్నారు, పోలీసు వారు చూపిన ప్రాంతాల్లో వాహనాలు పార్కింగ్ చేసుకోవాలి, చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలి అన్నారు, అత్యవసర సమయాల్లో పోలీసు కంట్రోల్ రూమ్ ద్వారా పోలీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపినారు. క్యూ లైన్స్ పాటించాలి, బారికేడ్స్ దాటుకొని రావద్దు అని అన్నారు. విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలిని, ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తుంచవద్దు, గొడవలు, తగాదాలు పెట్టుకోవద్దు అని అన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, జిల్లా షీ టీం తో ప్రత్యేక నిఘా ఉంటుందని అన్నారు. రాత్రి సమయంలో మఫ్టీ పార్టీలు, క్యూఆర్టి పార్టీలు ,ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలు జరగకుండ చూడాలని అన్నారు సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉత్సవాన్ని ఆనందించాలి అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఎడుపాయల జాతరలో పటిష్టమైన బందోబస్తు వివరాలను తెలియజేస్తూ జిల్లా ఎస్.పి గారి స్వీయ పర్యవేక్షణలో ఒక అదనపు యెస్.పి గారు, డి.యెస్.పి లు /03 సిఐలు/20, ఎస్ఐలు/61, ఏఎస్ఐలు/45, హెడ్ కానిస్టేబుళ్లు/96,కానిస్టేబుళ్లు/301 మహిళా హెడ్ కానిస్టేబుళ్లు–మహిళా కానిస్టేబుళ్లు/91, హోంగార్డు/266, మరియు బీడీ టీమ్స్, 9 స్పెషల్ పార్టీలు మొత్తం 883 మంది అధికారులు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపినారు. మహిళ భద్రత కోసం మహిళ పోలీసు సిబ్బందిని, షీ టీమ్స్ ను, మఫ్టీ టీమ్స్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపినారు.పార్కింగ్ స్థలాలు విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బంది వాహనాలను ఒక క్రమపద్ధతిలో పార్కింగ్ చేయించాలని, ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, కంట్రోల్ రూమ్ లో ఉండు సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని, అధికారులకు సూచించారు. మరియు బందోబస్తు సీసీ కెమెరాల నిఘా లో నిర్వహించడం జరుగుతుందని, మహాశివరాత్రి సందర్భంగా ఏడుపాయాలకు వచ్చే భక్తులు పోలీసు వారి సూచనలు సలహాలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో వనధుర్గా అమ్మవారి దర్శనం తదితర కార్యక్రమాలు ముగించుకుని వెళ్లాలని సూచించారు. భక్తులు పోలీసు వారు సూచనలు సలహాలు పాటించి పార్కింగ్ స్థలాల్లో మాత్రమే వాహనాలు పార్కు చేయాలని సూచించారు.అలాగే జాతర లో ఏదైనా ఇబ్బంది కలిగితే డయల్ 100 కి కానీ దగ్గరలో ఉన్న పోలీసు సిబ్బందికి తెలియజేయాలన్నారు. బందోబస్తును 04 సెక్టార్లుగా విభజించడం జరిగింది వేలాదిగా తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేయడం జరిగింది కంట్రోల్ రూంను ఏర్పాటు చేశామని ప్రతి డిపార్ట్మెంట్ కి సంబంధించిన వారు కంట్రోల్ రూంలో అందుబాటులో వుంటారని, ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాము అని తెలిపారు, అలాగే జాతరకు వచ్చే భక్తుల వాహనాలు నిలపటానికి ప్రత్యేక పార్కింగ్ లను ఏర్పాటు చేశామని వాహనాలను పార్కింగ్ కోసం ఎంపిక చేసిన స్థలాలలోనే తమ వాహనాలను నిలుపుకొని పోలీసు సిబ్బందికి సహకరించాలని జిల్లా యెస్.పి కోరినారు.

# ప్రజలందరికీ ' మహాశివరాత్రి ' శుభాకాంక్షలు

## భక్తులు భక్తి,శ్రద్ధలతో శివుని కృపకు పాత్రులు కావాలి
## కప్పపహాడ్ కాంగ్రెస్ యువ నాయకులు ఉడుతల సతీష్ గౌడ్



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25 ( నగరనిజం ) : మహా శివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని కప్పపహాడ్ కాంగ్రెస్ యువనాయకులు ఉడుతల సతీష్ గౌడ్ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... భక్తులు శివరాత్రి పండుగను అంగరంగ వైభవంగా ఘనంగా జరుపుకోవాలని కోరారు. ప్రజలు సుఖ,సంతోషాలతో జీవించేలా ఆశీర్వదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. శివ జాగరణలో పరమ శివుడిని భక్తి శ్రద్ధలతో కొలిచి, కోర్కెలు నెరవేర్చుకోవాలని అన్నారు. శివుని కృపతో ప్రజలందరికీ మంచి ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలను, సుఖశాంతులను అందించాలని, ఆ భోళాశంకరుని ఆశీర్వాదం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆ పరమశివుని ఆశీస్సులతో రైతులు, ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రతి ఇల్లు ఆనందంతో వెలుగులు చిమ్మాలని ఆకాంక్షించారు. భక్తులు భక్తి, శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకోవాలన్నారు. భక్తులు ఉదయం నుంచి ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ చేపట్టి శివునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసి ఆ పరమశివుని కృపకు పాత్రులు కావాలన్నారు. మహా శివరాత్రి పండుగను భక్తులంతా భక్తి,శ్రద్ధలతో జరుపుకోవాలని, ఆ పరమశివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆ శివుడి అనుగ్రహం ప్రతి ఇంటిపై కలగాలని ఉడుతల సతీష్ గౌడ్ ఆకాంక్షించారు.

# పత్తాలేని పిసిబి, సంబంధిత అధికారులు

## ప్రమాదకరమైన పొగ, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న గోడౌన్ యాజమాన్యం .
## ప్రజల ప్రాణాలతో చెలగడం మాడుతున్న కంపెనీల గూడెం పై కలెక్టర్కు మంత్రికి ఫిర్యాదు చేస్తాం : బీసీ సంఘం మెదక్ జిల్లా జనరల్ సెక్రెటరీ వెంకటేష్ గౌడ్.



మెదక్ బ్యూరో/నగర నిజం: మనోహరాబాద్ మండల కేంద్రంలోని గోడౌన్స్ వెనుకలో ప్లాస్టిక్ సంబంధించిన వ్యర్థాలను గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధం చేయడంతో మనోహరాబాద్ గ్రామ పరిసరాల్లో విపరీతంగా ప్రమాదకరమైన పొగ రావడం జరుగుతుందని, పొగ వల్ల తీవ్ర అనారోగ్య సమస్యలు గురి కావడం జరుగుతుందని పొల్యూషన్ బోర్డ్ అధికారుల నిర్లక్ష్యం సంబంధిత శాఖ అధికారులు తక్షణమే పట్టించుకోని మరల ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని ప్రజా సంఘాలు, బీసీ సంఘం మెదక్ జిల్లా జనరల్ సెక్రెటరీ వెంకటేష్ గౌడ్, తదితరులు మీడియాతో తెలిపారు.

# ప్రజలందరికీ ' మహాశివరాత్రి ' శుభాకాంక్షలు

## పోచారం గ్రామ నాయకులు బోదాసు శ్రీనివాస్



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25 ( నగరనిజం ) : మహా శివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని పోచారం గ్రామ నాయకులు బోదాసు శ్రీవాస్ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... భక్తులు శివరాత్రి పండుగను అంగరంగ వైభవంగా ఘనంగా జరుపుకోవాలని కోరారు. ప్రజలు సుఖ,సంతోషాలతో జీవించేలా ఆశీర్వదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. శివ జాగరణలో పరమ శివుడిని భక్తి శ్రద్ధలతో కొలిచి, కోర్కెలు నెరవేర్చుకోవాలని అన్నారు. శివుని కృపతో ప్రజలందరికీ మంచి ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలను, సుఖశాంతులను అందించాలని, ఆ భోళాశంకరుని ఆశీర్వాదం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆ పరమశివుని ఆశీస్సులతో రైతులు, ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రతి ఇల్లు ఆనందంతో వెలుగులు చిమ్మాలని ఆకాంక్షించారు. భక్తులు భక్తి,శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకోవాలన్నారు. భక్తులు ఉదయం నుంచి ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ చేపట్టి శివునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసి ఆ పరమశివుని కృపకు పాత్రులు కావాలన్నారు. మహా శివరాత్రి పండుగను భక్తులంతా భక్తి,శ్రద్ధలతో జరుపుకోవాలని, ఆ పరమశివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆ శివుడి అనుగ్రహం ప్రతి ఇంటిపై కలగాలని భోధాసు శ్రీనివాస్ ఆకాంక్షించారు.

# ప్రజలందరికీ ' మహాశివరాత్రి ' శుభాకాంక్షలు

## భక్తులు భక్తి,శ్రద్ధలతో శివుని కృపకు పాత్రులు కావాలి
## బీజేపీ రాష్ట్ర నాయకులు కందాల బల్దేవ్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25 ( నగరనిజం ) : మహా శివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర నాయకులు కందాల బల్దేవ్ రెడ్డి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... భక్తులు శివరాత్రి పండుగను అంగరంగ వైభవంగా ఘనంగా జరుపుకోవాలని కోరారు. ప్రజలు సుఖ,సంతోషాలతో జీవించేలా ఆశీర్వదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. శివ జాగరణలో పరమ శివుడిని భక్తి శ్రద్ధలతో కొలిచి, కోర్కెలు నెరవేర్చుకోవాలని అన్నారు. శివుని కృపతో ప్రజలందరికీ మంచి ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలను, సుఖశాంతులను అందించాలని, ఆ భోళాశంకరుని ఆశీర్వాదం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆ పరమశివుని ఆశీస్సులతో రైతులు, ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రతి ఇల్లు ఆనందంతో వెలుగులు చిమ్మాలని ఆకాంక్షించారు. భక్తులు భక్తి, శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకోవాలన్నారు. భక్తులు ఉదయం నుంచి ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ చేపట్టి శివునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసి ఆ పరమశివుని కృపకు పాత్రులు కావాలన్నారు. మహా శివరాత్రి పండుగను భక్తులంతా భక్తి,శ్రద్ధలతో జరుపుకోవాలని, ఆ పరమశివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆ శివుడి అనుగ్రహం ప్రతి ఇంటిపై కలగాలని ఆయన ఆకాంక్షించారు.

# ఎమ్మెల్సీగా గెలిస్తే మహిళా టీచర్లకు ఎలక్ట్రిక్ వెహికిల్ ఫ్రీ

## టీచర్ల హక్కుల కోసం పోరాడుతా
## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి
## టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మామిడి సుధాకర్ రెడ్డి






మెదక్ బ్యూరో/నగర నిజం:ఎమ్మెల్సీ గా గెలిపిస్తే మహిళా టీచర్లందరికి ఆరు నెలల్లో ఎలక్ట్రిక్ వెహికిల్స్ ను ఫ్రీగా అందజేస్తానని టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మామిడి సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి బాండ్ పేపర్ రిజిల్ చేశారు.మంగళవారం మెదక్ లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశం లో అయన మాట్లాడారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేస్తే మూడోస్థానంలో నిలిచానని, ఈ సారి కూడా ఆశీర్వదించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేస్తానని తెలిపారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ తరహా విద్య అందేలా తనవంతు ప్రయత్నిస్తానని హామినిచ్చారు. కార్పొరేట్, రియల్ రియల్ ఎస్టేట్ వ్యాపారాలు ప్రధాన పార్టీల అభ్యర్థులుగా బరిలో నిలుస్తున్నారని, వారికి ఓటేస్తే ఫోన్ కూడా ఎత్తే పరిస్థితి ఉండదన్నారు.అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్ కు కామన్ స్కూల్ విధానం వర్తింపజేయాలన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని అయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల సమస్యలు, టీచర్ల ఇబ్బందులు కార్పొరేట్ శక్తులకు తెలియవన్నారు. ఉపాధ్యాయ లోకాన్ని సమాజం గమనిస్తుందని, డబ్బులు తీసుకోని ఓటేస్తే ప్రతిష్ట దెబ్బతింటుందన్నారు. లాభియింగ్ తో సమస్యలు పరిష్కరిస్తామని కొందరు అభ్యర్థులు చెబుతున్నారని, పోరాటాల తోనే హక్కులు సాదించుకోవచ్చునన్నారు. సీపీఎస్ సాధన కోసం తన టీచర్ ఉద్యోగానికి రాజీనామా చేశానని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా గురుకులాల్లో పనిచేసే టీచర్లకు రెండో శనివారం, ఆదివారం సాధారణ సెలవు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాను ఎమ్మెల్సీ గా గెలిస్తే టీచర్లకు ఏం చేస్తానో బాండ్ పేపర్ రాసిస్తున్నట్లు తెలిపారు. టీచర్లకు పోస్ట్ ద్వారా బాండ్ పేపర్లు పంపానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల గొంతునొక్కేందుకే కార్పొరేట్ పెట్టుబడులు వస్తున్నారని, టీచర్లంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. టీచర్లు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రతినిధులు నవీన్, సాయిచరణ్ తదితరులు ఉన్నారు.

# ఉద్యమ నేత అశోక్‌ను గెలిపించండి

## ధన రాజకీయాలను ఓడించండి
## విద్యా వ్యాపారులను ఓడించండి



మెదక్ బ్యూరో/ నగర నిజం:ఉద్యమ నాయకుడు ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసే నాయకుడు అశోక్ కుమార్ ని గెలిపించండి. టీఎస్ యుటిఎఫ్ బలపరిచిన టి పి టి ఎఫ్ అభ్యర్థి అశోక్ కుమార్ ని గెలిపించాలని టిఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ ఉమ్మడి సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి , టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రావు గారు మరియు టిపిటిఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు ముత్యాల సార్ గారు సమావేశంలో మాట్లాడుతూ అశోక్ కుమార్ సార్ 30 సంవత్సరాల పైగా ఉద్యమ నాయకుడిగా, టిపిటిఎఫ్ మండల స్థాయి నుంచి టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారని నీతి , నిజాయితీ, నిబద్ధత గల వ్యక్తి అని, నిరంతరం విద్యారంగ సమస్యలు మరియు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని, సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న అశోక్ కుమార్ సార్ ని శాసనమండలికి పంపడం ద్వారా శాసనమండలిలో ఉపాధ్యాయుల గొంతుకగా ఉంటారని తెలియజేశారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ అశోక్ కుమార్ సార్ ఉపాధ్యాయుల పక్షపాతి అని ఎటువంటి వ్యాపారాలు లేని వ్యక్తి అని, విద్యా రంగం కోసం మాత్రమే పనిచేశారని, అశోక్ కుమార్ సార్ ని గెలిపించుకోవడం చారిత్రక అవసరమని తెలియజేశారు.... ఈ సమావేశంలో బి రాజేంద్రప్రసాద్ , సాయిబాబా ,రమేష్, కిష్టయ్య ,శ్రీనివాస్, చిరంజీవి రావు ,వెంకటేష్ ,మల్లేష్, మనీష్ ,భాష్య, వేణుగోపాల్ , మోహన్ రావు ,ప్రవీణ్, కామేష్ లు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ ' మహాశివరాత్రి ' శుభాకాంక్షలు

## భక్తులు భక్తి,శ్రద్ధలతో శివుని కృపకు పాత్రులు కావాలి
## గున్ గల్ తాజా మాజీ సర్పంచ్ కాశమల్ల ఇందిరా



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25 ( నగరనిజం ) : మహా శివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని గున్ గల్ తాజా మాజీ సర్పంచ్ కాశమల్ల ఇందిరా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ... భక్తులు శివరాత్రి పండుగను అంగరంగ వైభవంగా ఘనంగా జరుపుకోవాలని కోరారు. ప్రజలు సుఖ,సంతోషాలతో జీవించేలా ఆశీర్వదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. శివ జాగరణలో పరమ శివుడిని భక్తి శ్రద్ధలతో కొలిచి, కోర్కెలు నెరవేర్చుకోవాలని అన్నారు. శివుని కృపతో ప్రజలందరికీ మంచి ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలను, సుఖశాంతులను అందించాలని, ఆ భోళాశంకరుని ఆశీర్వాదం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆ పరమశివుని ఆశీస్సులతో రైతులు, ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రతి ఇల్లు ఆనందంతో వెలుగులు చిమ్మాలని ఆకాంక్షించారు. భక్తులు భక్తి, శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకోవాలన్నారు. భక్తులు ఉదయం నుంచి ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ చేపట్టి శివునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసి ఆ పరమశివుని కృపకు పాత్రులు కావాలన్నారు. మహా శివరాత్రి పండుగను భక్తులంతా భక్తి,శ్రద్ధలతో జరుపుకోవాలని, ఆ పరమశివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆ శివుడి అనుగ్రహం ప్రతి ఇంటిపై కలగాలని ఆమె ఆకాంక్షించారు.

# లైంగిక దాడిలో యువకుడికి జైలు శిక్ష

## బాధిత కుటుంబానికి మూడు లక్షల పరిహారం
## వివరాలు వెల్లడించిన కందుకూరు సిఐ కె సీతారాం



మహేశ్వరం ఫిబ్రవరి 25 (నగరనిజం)లైంగిక దాడిలో ఓ యువకుడికి జైలు శిక్ష విధించిన సంఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది కందుకూరు సిఐ, కె సీతారాం తెలిపిన వివరాల ప్రకారం. కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పులిమామిడి గ్రామానికి చెందిన తిమ్మగల్ల శ్రీనాథ్ అదే గ్రామానికి చెందిన ఓ యువతితో లైంగిక సంబంధం ఏర్పరచుకున్నాడని పోలీసులు తెలిపారు. పలుమార్లు ఆ అమ్మాయిపై లైంగిక దాడికి పాల్పడి వివాహానికి తిరస్కరించడంతో అమ్మాయి తరపు బంధువులు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారని తెలిపారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారణ జరిపిన అనంతరం పోలీసులు కోర్టు లో హాజరు పరుచగా కోర్టు న్యాయమూర్తి నిందితుడికి ఇరవై సంవత్సరాల జైలు శిక్షతో పాటు ఐదువందల రూపాయల జరిమానా, బాధిత కుటుంబానికి నష్టపరిహారంగా మూడు లక్షల రూపాయలను అందించేల కోర్టు తీర్పు వెలువరించిందని పోలీసులు తెలిపారు.

# ప్రజలందరికీ ' మహాశివరాత్రి ' శుభాకాంక్షలు

## భక్తులు భక్తి,శ్రద్ధలతో శివుని కృపకు పాత్రులు కావాలి
## సిరి నేచర్స్ వ్యాలీ రిసార్ట్స్ నిర్వహకులు ముప్పాల నర్సరాజు



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25 ( నగరనిజం ) : మహా శివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని ఖాగజ్ ఘాట్ సిరి నేచర్స్ వ్యాలీ రిసార్ట్స్ నిర్వహకులు ముప్పాల నర్సరాజు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... భక్తులు శివరాత్రి పండుగను అంగరంగ వైభవంగా ఘనంగా జరుపుకోవాలని కోరారు. ప్రజలు సుఖ,సంతోషాలతో జీవించేలా ఆశీర్వదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. శివ జాగరణలో పరమ శివుడిని భక్తి శ్రద్ధలతో కొలిచి, కోర్కెలు నెరవేర్చుకోవాలని అన్నారు. శివుని కృపతో ప్రజలందరికీ మంచి ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలను, సుఖశాంతులను అందించాలని, ఆ భోళాశంకరుని ఆశీర్వాదం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆ పరమశివుని ఆశీస్సులతో రైతులు, ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రతి ఇల్లు ఆనందంతో వెలుగులు చిమ్మాలని ఆకాంక్షించారు. భక్తులు భక్తి, శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకోవాలన్నారు. భక్తులు ఉదయం నుంచి ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ చేపట్టి శివునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసి ఆ పరమశివుని కృపకు పాత్రులు కావాలన్నారు. మహా శివరాత్రి పండుగను భక్తులంతా భక్తి,శ్రద్ధలతో జరుపుకోవాలని, ఆ పరమశివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆ శివుడి అనుగ్రహం ప్రతి ఇంటిపై కలగాలని ఆయన ఆకాంక్షించారు.

# గ్రామ దేవతల ఆలయాల్లో సిసి కెమెరాల దాతలను సహకారంతో ఏర్పాటు అభినందించిన ఇన్స్పెక్టర్ నరసింహారావు



షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 25 నగర నిజం కొత్తూరు సీఐ నరసింహారావు ఆధ్వర్యంలో పురపాలక కేంద్రంలోని పోచమ్మ ఆలయంలో ఇటీవల జరిగిన ఓ ఘటన నేపథ్యంలో గ్రామ పెద్దలు రక్షణ చర్యలు చేపట్టారు. ఆలయాల్లో చోరీల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. పోచమ్మ ఆలయంలో చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, హనుమాన్ ఆలయంలో తాండ్ర శ్రీనివాస్ రెడ్డి, మైసమ్మ ఆలయంలో శివ చారి, ఎస్సీ వాడలోని ఆలయంలో కౌన్సిలర్ ప్రసన్నలతా యాదయ్య సొంత ఖర్చులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వీటిని స్థానిక పోలీస్ స్టేషన్లో కంట్రోల్ రూమ్కు అనుసంధానం చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలాజీ, ఎస్సైలు మురళి గౌడ్, జి.శ్రీనివాస్, గ్రామస్తులు సదానందం గౌడ్, బండి కృష్ణ, యాదగిరి చారి, రవి నాయక్, శ్రవణ్ కుమార్, బాలరాజు, సాగర్, ఇప్పల సురేష్, రాఘవ యాదవ్, సాయి చారి, కరెంట్ బాలు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కేజీ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఎంబీఏ విభాగం యూనివర్సిటీ ఆఫ్ సౌత్ ఫ్లోరిడా ముమా కాలేజ్ ఆఫ్ బిజినెస్ తో అవగాహన సదస్సు



మొయినాబాద్ ఫిబ్రవరి 25 (నగర నిజం) కేజీ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ లోని ఎంబీఏ విభాగం యూనివర్సిటీ ఆఫ్ సౌత్ ఫ్లోరిడా ముమా కాలేజ్ ఆఫ్ బిజినెస్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందం ద్వారా ఎంబీఏ మరియు గ్రాడ్యుయేట్ విద్యార్థులకు నిపుణుల ద్వారా అవగాహన కార్యక్రమాలు మరియు బోధన సలహాలు సూచనలకు ప్రాధాన్యం లభిస్తుంది అంతేకాకుండా మేనేజ్మెంట్ విద్యలో ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలకు సంబంధించి నైపుణ్య శిక్షణకు పరస్పరసహకారానికిఈఒప్పందం దోహదపడుతుంది. ఈ కార్యక్రమానికి ఉమా కాలేజ్ ఆఫ్ బిజినెస్ నుండి ప్రతినిధిగా భువన్ ఫుల్ హేల్కర్ హాజరయ్యారు




కళాశాల చైర్మన్ లయన్ కె కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎంబీఏ విభాగాధిపతి సిహెచ్ చందన, కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ శీలం సాయి సత్యనారాయణ రెడ్డి, డీన్ అకాడమిక్స్ డాక్టర్ నరసయ్య, డీన్రీసెర్చ్ డాక్టర్ జయ హరి, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ డేనియల్ ప్రభాకర్, డీన్ స్టూడెంట్ ఎంగేజ్మెంట్ డాక్టర్ ఉదయశ్రీ, తుటి సంధ్య పి సంయుక్త అధ్యాపకులు హాజరయ్యారు.

# పాత ఇంటికి మరమ్మత్తులు చేస్తుండగా కక్షకట్టి జెసిబి గడ్డపారల సాయంతో కూల్చారు

## న్యాయం చేయాలని మొయినబాద్ ఎంపీడీవోకు బాధితుడు దర్శన్ గౌడ్ వినతి







మొయినబాద్ ఫిబ్రవరి 25 ( నగర నిజం) మండల పరిధిలోని చాకలిగూడ గ్రామంలో తాను నిర్మించుకుంటున్న పాత ఇంటిని అక్రమంగా కూల్చివేశారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ చాక లిగూడ గ్రామానికి చెందిన బాధితుడు దర్శన్ గౌడ్ మీడియా ముందు తన గోడు వెళ్లబోసున్నాడుఎప్పటినుంచో 15 సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్న మా ఇల్లు వాస్తుకు లేకపోవడంతో మరమ్మతులు చేసుకుంటుండగా అన్యాయంగా గ్రామస్తులు దౌర్జన్యానికి పాల్పడ్డారని జెసిబితో గడ్డపారల తో వచ్చి తమ ఇంటిని కూల్చి వేశారని నాకు న్యాయం చేయాలని బాధితుడు కోరాడు అదేవిధంగా నాకు ప్రాణ హాని ఉందని మా కుటుంబ సభ్యులు కనిపిస్తే చాలు బూతులు తిడుతున్నారని ఆయన తెలిపారు ఈ విషయం పై పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది ఇళ్లు నిర్మాణంలో ఉన్నప్పుడు కూల్చి వేయడంతో తనకు ఆస్తినష్టం జరిగిందని, నాకు న్యాయం చేయాలని పోలీసులతో పాటు ఎంపీడీవో సంధ్యకు వినతి పత్రం అందజేశారు గతంలోనే మాజీ సర్పంచ్ వడ్ల వెంకటయ్య చారి 2009లో ఇంటి నిర్మాణం కోసం పర్మిషన్ ఇవ్వడం జరిగిందని, ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా తన ఇంటిని కూల్చివేసినందుకు నష్టపరిహారం ఇప్పించాలని బాధితుడు కోరాడు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాకు న్యాయం చేయాలని అన్నారు ఈ సం దర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి న్యాయం చేయాలని గ్రామంలో గ్రామసభ నిర్వహించి సమస్యను పరిష్కరించాలని బాధితుడు కోరాడు న్యాయం జరిగేనిచో పై అధికారుల దగ్గరికి వెళ్లడం జరుగుతుందని అన్నాడు.

# మాదిగ అమరవీరుల సంస్మరణ సభలో అమరవీరుల చిత్రపటాలకు శ్రద్ధాంజలి ఘటించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

**మంత్రి దామోదర్ రాజనర్సింహ స్వయంగా మాదిగ అమరవీరుల కుటుంబ సభ్యుల కాళ్లు కడిగి ఘనంగా సన్మానించారు.**
**ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన 6గురు అమరవీరుల కుటుంబ సభ్యులకు ఒక్కో కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.**
**అమరవీరుల కుటుంబ సభ్యులతో ఆత్మీయ పలకరింపు .**
**మాదిగ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం.**
**సుప్రీంకోర్టు తీర్పును ఇచ్చినా గంట వ్యవధిలోనే రాష్ట్ర శాసనసభ వేదికగా ప్రకటన చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారిది.**
**ఎస్సీ వర్గీకరణ అమలు లో రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కొత్త చరిత్ర రాయబోతున్నాం.**
**మాదిగ అమరవీరుల సంస్మరణ సభలో దామోదర్ రాజనర్సింహ వెల్లడి.**





నగర నిజం,హైదరాబాద్:హైదరాబాద్లోని టూరిజం ప్లాజాలో జరిగిన మాదిగ అమరవీరుల సంస్మరణ సభలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంస్మరణ సభలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులు కాలె యాదయ్య, వేముల వీరేశం, తోట లక్ష్మీకాంతారావు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, డాక్టర్. చంద్రశేఖర్, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్, మాజీ ఎంపీ పసునూరు దయాకర్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ కొండేటి మల్లయ్య, ప్రొఫెసర్ మల్లేశం, మాదిగ, మాదిగ అనుబంధ సంఘాల ఐక్యవేదిక చైర్మన్ మేడి పాపయ్య మాదిగ, చింత స్వామి మాదిగ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. ఎస్సీ కులాలో అసమానతల వల్లే ఆందోళనలు మొదలయ్యాయన్నారు . హక్కుల సాధన కోసం సుదీర్ఘ పోరాటం జరిగిందన్నారు. ఈ పోరాటంలో అసువులు బాసిన అమరులకు ఈరోజు నివాళులు అర్పించుకున్నామని వెల్లడించారు. జాతి ప్రయోజనాల కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరుల కుటుంబాలకు, మాదిగలు జీవితాంతం రుణపడి ఉంటారన్నారు. ఎన్ని తరాలైనా అమరుల రుణం తీర్చుకోలేనిదని మంత్రి దామోదర్ రాజనర్సింహ కొనియాడారు. ఈ సందర్భంగా మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పుష్పాభిషేకం చేశారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించి 1నిమిషం మౌనం పాటించారు. అనంతరం మంత్రి దామోదర్ రాజనర్సింహ స్వయంగా మాదిగ అమరవీరుల కుటుంబ సభ్యుల కాళ్లు కడిగి.. ఘనంగా సన్మానించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం చెక్కులను మంత్రి దామోదర రాజనర్సింహ ఇతర శాసనసభ్యులతో కలిసి అందజేశారు.హక్కుల కోసం జరిగే పోరాటాలకు రాజకీయ రంగు పూయకూడదన్నారు. మానవత్వంతో నిర్ణయాలు తీసుకోవాలన్నారు. వర్గీకరణ విషయంలో అదే జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపలే వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో ప్రకటన చేసిన ఘనత గౌరవ సీఎం రేవంత్ రెడ్డి గారికి దక్కిందన్నారు. మాదిగల పట్ల వారి నిబద్ధత, పేదల హక్కుల పట్ల చిత్తశుద్ధి కలిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ప్రశంసించారు మంత్రి దామోదర్ రాజనర్సింహ.సుప్రీంకోర్టు తీర్పునకు అనుకూలంగా, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేసేలా అన్ని విధాల అధ్యయనం చేసిన తర్వాత ఏక సభ్య కమిషన్ నివేదిక ఇచ్చిందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. నివేదికలో వంకలు పెట్టడానికేం లేదన్నారు. వర్గీకరణపై అబద్ధాలు, మోసం, రాజకీయం కోసం విమర్శలు చేయొద్దని హితువు పలికారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ పై త్వరలో చట్టం చేస్తామన్నారు. ఆ తర్వాత పెద్ద సంఖ్యలో ఉద్యోగాల భర్తీ చేపడుతామని మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు.ఎస్సీ వర్గీకరణ అమలు లో రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కొత్త చరిత్ర రాయబోతున్నామన్నారు. మీకు ఎక్కడ అవసరమున్నా, ఏ ఆపదున్నా ఆదుకునే బాధ్యత మా ప్రభుత్వానిదిని భరోసా కల్పించారు మంత్రి దామోదర్ రాజనర్సింహ.ఈ సంస్మరణ సభలో మాదిగ, మాదిగ అనుబంధ కులాల ఐక్యవేదిక ముఖ్య నాయకులు ముంజగల విజయకుమార్, మేరీ మాదిగ, సంగీతపు రాజలింగం, మేడి రమణ, దొమ్మాటి శివకుమార్, దేవుని సతీష్ మాదిగ, గంధం రాములు, ప్రజా గాయకులు ఏపూరి సోమన్న, బుల్లెట్ రాజు మాదిగ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE



## మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఉద్యమకారుడు కాకి నరసింహ ముదిరాజ్

(నగర నిజం) కందుకూరు మండలం. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివరాత్రి సందర్భంగా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో శివుని కొలుస్తారని శివునికి ఉపవాస దీక్షలతో ప్రజలందరూ ఉంటారని శివుని అనుగ్రహం కలుగుతుందని ఆ శివుని ఆశీస్సులతో ప్రతి కుటుంబం చల్లగా ఉండాలని కోరుకుంటున్నానని మహేశ్వరం నియోజకవర్గం ఉద్యమకారుల కో కన్వీనర్ కాకి నరసింహ ముదిరాజ్ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## పరీక్షలంటే పండుగలుగా భావించాలి మోటివేషనల్ స్పీకర్ వేణు కళ్యాణ్




ఎల్బీనగర్ /నగర నిజం : ఎల్బీనగర్ చంపపేట్ డివిజన్‌లోని మంద యాదవ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో 2025 పదవ తరగతి విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. బడ్జెట్ పాఠశాల యాజమాన్యం అసోసియేషన్, తెలంగాణ సరూర్‌నగర్ మండలం ఆధ్వర్యంలో యువ జూనియర్ కళాశాలల సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. అలాగే, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, బిజినెస్ అండ్ లైఫ్ కోచ్ వేణు కళ్యాణ్ విద్యార్థులకు మోటివేషనల్ ప్రసంగం అందించారు. పరీక్షల పట్ల భయాన్ని పోగొట్టేలా, అవి జీవితంలో ఒక ముఖ్యమైన అంచె మాత్రమేనని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. తల్లిదండ్రులు, గురువులు, సమాజం పట్ల విద్యార్థుల బాధ్యతల గురించి చక్కటి హితబోధ చేశారు. కార్యక్రమంలో యువ జూనియర్ కళాశాలల కరస్పాండెంట్ సెక్రటరీ నంది కంటి భాస్కర్, కళాశాల ప్రిన్సిపాల్ వో. డ్నాల శ్రీనివాస్ మాట్లాడారు. పరీక్షల సమయంలో ప్రాక్టీస్ మాత్రమే కాకుండా సమర్థవంతమైన ప్రిపరేషన్ అవసరమని, సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. పరీక్ష హాల్లో భయాన్ని వీడి, ఊపిరి తీసుకుంటూ మనశ్శాంతిని పెంపొందించుకోవాలని, మెదడు ఉత్సాహంగా ఉండేందుకు 100 నుంచి 1 వరకు అధ్యయనం చేయాలని విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో బి స్మార్ట్ సరూర్‌నగర్ మండల కౌన్సిల్ సభ్యులు, బి స్మార్ట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ బి. దేవేందర్ గౌడ్, ట్రెజరర్ ఈ. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పంచాయతీ కార్యదర్శుల డైరీ ఆవిష్కరించిన ఎంపీడీవో - కే ప్రమోద్ కుమార్



సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 25(నగర నిజం):యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ నూతన డైరీ క్యాలెండర్ నారాయణపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే ప్రమోద్ కుమార్ చేతుల మీదుగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ అధికారులు టి పి ఎస్ ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బి వెంకటేశం మండల అధ్యక్షుడు కే అమరేందర్ జిల్లా కమిటీ సభ్యులు తన్నీరు వెంకటేశ్వర్లు చెరుకుపల్లి మమత మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు ఏ లక్ష్మీజి సువర్ణ కోశాధికారి సిహెచ్ సతీష్ కుమార్ పంచాయతీ కార్యదర్శులు ఎస్ సంతోష ఎన్ వినయ్ పి గంగారాం లచ్చిరాం సుభాష్ చంద్రబోస్ బాలకృష్ణ కె ఊషయ్య, దశరథ కే నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సహస్ర వేదిక్ సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ

### దాత గుంజి నరసింహారావు





సంస్థాన్ నారాయణపుర్, ఫిబ్రవరి 25(నగర నిజం):యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ కళాశాల, పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం, 10వ తరగతి విద్యార్థులకు సహస్ర వేదిక్ సేవా సమితి ఆధ్వర్యంలో దాత గుంజి నరసింహారావు (పోయిన సంవత్సరం కూడా ఇదే దాత మండల కేంద్రంలోని నాలుగు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లకు దాతగా సహకరించారు - ఈసారి పాత బ్యానర్ను వినియోగించడం జరిగింది ) సహకారంతో 226 పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడం జరిగింది. కళాశాల విద్యార్థులు 200 మంది కి,పదవ తరగతి విద్యార్థులకు 84 మంది కి ఇందులో ఇంతకుముందు ఒక సంస్థ 58 పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడం జరిగింది. మిగతా వారికి తక్కువ బడిన సందర్భంగా వారికి మనము ఫుల్ ఫిల్మెంట్ చేయడం జరిగింది, ఈ సందర్భంగా పాఠశాల కళాశాల ,విద్యార్థులకు పరీక్షలలో ప్రథమ స్థానం సంపాదించాలి, అదేవిధంగా దానికి సంబంధించిన మెమరీ పద్ధతులు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ బోధించమని ఈ సందర్భంగా వారు విన్నవించడం జరిగింది , త్వరలో విద్యార్థులకు ఆ అంశాన్ని బోధించడానికి ఒక వ్యక్తిని కూడా పంపించే ప్రయత్నం చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా సమితి బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మోడల్ పాఠశాలలోని మన ఊరి వాళ్ళయినా ఫ్యాకల్టీ కృష్ణ, వెంకట్ కు ధన్యవాదాలు




## ఐకార్-సీఆర్ఐడీఏ కిసాన్ మేళా

## పత్తి ఉత్పాదకత పెంపుకు కొత్త వ్యూహాలు




డాక్టర్ షేక్ ఎన్. మీరా, డైరెక్టర్, ICAR, ATARI, హైదరాబాద్, కిసాన్ మేళాలో ప్రసంగం



రైతులు కిసాన్ మేళాలో సన్మానం



డా. ఎస్.కే. బాల్, బాధ్యతలపై ఉన్నతాధికారి, ICAR-CRIDA




కిసాన్ మేళా సందర్భంగా ప్రచురణలు విడుదల

హయత్‌నగర్,ఫిబ్రవరి 25 (నగర నిజం) హయత్‌నగర్ పరిశోధనా క్షేత్రం, ఐకార్ – సీఆర్ఐడీఏలో కిసాన్ మేళా నిర్వహించబడింది. "వ్యవసాయ సాంకేతికతను రైతులకు చేరువ చేయడం – విస్తృత స్థాయిలో ఉత్తమ వ్యవసాయ పద్ధతుల ప్రదర్శనలు ద్వారా పత్తి ఉత్పాదకతను పెంచడం" అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా నుండి 425 మంది రైతులు పాల్గొని అధిక సాంద్రత నాట్ల విధానం (హై డెన్సిటీ ప్లాంటింగ్ సిస్టమ్ ), పురుగుల నియంత్రణ, వ్యాధుల నివారణ, నీటిపారుదల, విత్తనాల యంత్రీకరణ (ప్న్యూమాటిక్ ప్లాంటర్), పత్తి తెంపడం వంటి అంశాలపై శిక్షణ పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ షేక్ ఎన్. మీరా, సంచాలకుడు, ఐకార్ – ATARI-X, హైదరాబాద్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, కేవీకే రంగారెడ్డి ద్వారా అందించబడుతున్న సేవల వల్ల పంటల ఉత్పాదకత పెరిగిందని, సాగు ఖర్చులు తగ్గాయని, నేల మరియు నీటి సంరక్షణ పద్ధతులు విస్తృతంగా అమలవుతున్నాయని తెలిపారు. రైతులు అధిక సాంద్రత నాట్ల విధానం ద్వారా మెరుగైన దిగుబడిని సాధిస్తున్నారని, ఇది పత్తి ఉత్పత్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కిసాన్ మేళాలో బి. నరసింహరావు, జిల్లా వ్యవసాయ అధికారి , రంగారెడ్డి జిల్లా, డాక్టర్ ఎస్.కే.బాల్, ఐకార్–సీఆర్ఐడీఏ ఇన్‌చార్జ్ డైరెక్టర్, సుజాత, అసిస్టెంట్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ ఎస్. విజయకుమార్, కేవీకే నోడల్ అధికారి, కేవీకే కార్యక్రమాల గురించి, వ్యవసాయ యంత్రీకరణ, మరియు హెచ్‌డీపీఎస్ ప్రత్యేక ప్రాజెక్టు విశేషాలను వివరించారు. డాక్టర్ చంద్రకాంత్ ఎం.హెచ్., కేవీకే రంగారెడ్డి అధిపతి, ఈ మేళా లక్ష్యం రైతులకు నూతన సాంకేతికతలను పరిచయం చేయడం అని చెప్పారు. డాక్టర్ ఎ.ఆర్. రెడ్డి, ATARI-X నోడల్ అధికారి, హెచ్‌డీపీఎస్ విధానంలో ఉన్న సమస్యలు మరియు పరిష్కారాలపై నివేదిక సమర్పించారు. డాక్టర్ ఎం. శ్రీనివాసరావు, పత్తి పరిశోధన విభాగ అధిపతి, సరైన విత్తనాల సమయం, పురుగుల నివారణ, మరియు హెచ్‌డీపీఎస్ విధానం ప్రయోజనాలను వివరించారు. శ్రీ బి. నరసింహారావు, జిల్లా వ్యవసాయ అధికారి, ఈ ప్రాజెక్టు ద్వారా రైతులు మెరుగైన దిగుబడిని సాధించారని ప్రశంసించి, మరింత మంది రైతులకు ఈ విజయం చేరవేయాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ వ్యవసాయ ప్రచురణలు విడుదల చేయబడగా, ప్రాజెక్టులో విజయవంతమైన రైతులను సత్కరించారు. కార్యక్రమం ముగింపులో డాక్టర్ డి. సుదీర్, ముఖ్య సాంకేతిక అధికారి, కృతజ్ఞతలు తెలిపారు.



రైతులు ఇతర ప్రయోజనదారులు కిసాన్ మేళాకు హాజరయ్యారు.

NN
NEWS
నగరనిజం